మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 115 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 25 ఏప్రిల్ 2025 | వెల : 2-00

# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ



ఉగ్రదాడికి ప్రతిగా ఎక్కడ, ఎప్పుడు, ఎలా.. దాడి చేయాలో నిర్ణయించుకునే స్వేచ్ఛ వారిదే.. వారి శక్తి సామర్థ్యాలపై పూర్తి విశ్వాసం ఉంది.. ఉగ్రవాదులకు, వారిని పెంచి పోషిస్తున్నవారి.. ఊహకైనా అందనంత కఠిన శిక్షలు విధిస్తాం

అత్యున్నతస్థాయి రక్షణ భేటీలో ప్రధాని మోదీ.. నేడు రెండోసారి సమావేశం కానున్న సీసీఎస్.. కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ భేటీ కూడా!

'పహల్గాం'పై చర్చకు పార్లమెంట్‌ను సమావేశ పరచండి

ప్రధాని నరేంద్ర మోదీకి కాంగ్రెస్ నేతలు.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే లేఖలు

## యుద్ధ పరిస్థితులు వచ్చినా సిద్ధంగా ఉండాలి




- పాక్‌కు అనుకూలంగా మాట్లాడితే అక్కడికే వెళ్లిపోండి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా..
- అతిమంచితనం వద్దు
- మత కలహాలు సృష్టించే వారిపై అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలి
- ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలి

స్వర్ణసాగరం అమరావతి

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అమరవీరులకు జనసేన సంతాపం ప్రకటించింది. మంగళగిరిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు నేతలు మౌనం పాటించారు. ఉగ్రదాడి మృతులకు డిప్యూటీ సీఎం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అమాయకులను అత్యంత దారుణంగా చంపారన్నారు. ఉగ్రదాడి ఘటన దేశం మొత్తాన్ని కుదిపేసిందని.. పహల్గామ్ ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయని తెలిపారు. - మిగతా3లో



## పాక్‌ను దెబ్బకు దెబ్బ తీయాలి

- ప్రధాని మోదీ నివాసంలో కీలక సమావేశం
- ఒకవేళ పాక్ కవ్వింపులకు పాల్పడితే రక్షణ పరంగా ఎలా తిప్పికొట్టాలి
- ఓ వైపు రక్షణ పరంగా దెబ్బకొడుతూనే.. దౌత్య పరంగా ప్రపంచ దేశాల ఎదుట పాకిస్తాన్‌ను ఇరుకున పెట్టేలా ఎలా దెబ్బకు దెబ్బ తీయాలి

## ఆర్థిక ప్రగతికి మద్దతివ్వండి

- బ్యాంకర్లకు సీఎం పిలుపు
- రాష్ట్రానికి భారీగా ప్రాజెక్టులు వస్తున్నాయి
- వచ్చే నాలుగేళ్లలో సంపద సృష్టి,
- ఇంటికో పారిశ్రామికవేత్త, పేదరిక నిర్మూలనపై దృష్టి
- పీపీపీ విధానం విస్తృతంగా అమలు
- పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలి
- మత్స్యకారులకు నేరుగా రుణాలివ్వాలి
- డ్వాక్రా, కౌలు రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ,
- మైనార్టీల ఎదుగుదలకు సాయం చేయాలి
- రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ భేటీలో సీఎం
- 2025-26కు 6.60 లక్షల కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక విడుదల
- లక్ష్యాన్ని అధిగమిస్తామన్న బ్యాంకర్లు




స్వర్ణసాగరం విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంపదసృష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా వచ్చే నాలుగేళ్లలో పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నాం. ఓవైపు ఇంటికో పారిశ్రామికవేత్త లక్ష్యంతో ముందుకెళు_న్నాం. మరోవైపు ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈలు, రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. 2029కల్లా పేదరికం నిర్మూలించేలా జీరో పావర్టీ-పీ4 విధానం అమలు చేసి, అసమానతలు తొలగించేందుకు కృషి చేస్తున్నాం.

– సీఎం చంద్రబాబు

- మిగతా3లో



## పహల్గాం మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఆర్థిక సాయం

- కుటుంబాల్లో అర్హులైన వారికి ఉద్యోగం కల్పిస్తాం
- ఉగదాడి మృతుడు సంతోష్ జగదలే కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు క్యాబినెట్ నిర్ణయించింది.
- జమ్మూకశ్మీర్ ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా

## మీరే పార్టీ.. పార్టీయే మీరు

- ఏడాదిలోపే కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత
- గొంతులేని వారికి బాసటగా నిల్చేది మనమే
- ప్రభుత్వ అవినీతిపై ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులకు జగన్ పిలుపు

స్వర్ణసాగరం అమరావతి

రాష్ట్రంలో యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందని, ఎక్కడికక్కడ అంతులేని అవినీతి జరుగుతోందని, వాటన్నింటినీ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదని, విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లోనూ విధ్వంసమే కొనసాగుతోందని వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షుల సమావేశంలో వైయస్ జగన్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా జగన్ ఏమన్నారంటే.. ప్రజలకు అండగా పలు కార్యక్రమాలు చేయాలి. ఆ కార్యక్రమాలు రాష్ట్ర స్థాయి దష్టిని కూడా ఆకర్షిస్తాయి. ఇంకా వాటి ద్వారానే మీ పనితీరు కూడా బయట పడుతుంది. ఈ ప్రక్రియలో పార్టీ జిల్లా అధ్యక్షులది చాలా కీలక బాధ్యత. సమాజంలో - మిగతా3లో





## ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల దోపిడీకి చెక్

- చట్టం అమలుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- స్కూళ్లలో ఫీజులు ఎంత మేరకు ఉండాలనే అంశంపై ప్రభుత్వం విధివిధానాలు ఖరారు
- ఢిల్లీ ప్రభుత్వం చారిత్రాత్మక,సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది
- ఫీజుల స్థిరీకరణ,నియంత్రణ బిల్లు- 2025 ముసాయిదా బిల్లును ఈరోజు కేబినెట్ ఆమోదించిందని మీకు చెప్పడానికి నేను చాలా సంతోషంగా ఉన్నాను : ఢిల్లీ సీఎం రేఖా గుప్తా

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఎంట్రీ, ఎగ్జిట్ రూట్స్‌ను బ్లాక్ చేసి..
# ఎన్ఐఏ దర్యాప్తులో వెలుగులోకి కీలక విషయాలు

పెహల్‌గామ్ ఉగ్రదాడి ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తును ముమ్మరం చేసింది. లోకల్ ఫొటోగ్రాఫర్లు, దుకాణదారులు, డ్రైవర్లను ఇలా దాదాపు 45 మంది ప్రత్యక్ష సాక్షులను పిలిచి విచారించింది. ఈ సందర్భంగా వారి వాంగ్మూలాలను నమోదు చేసింది. ఈ దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. బైసరాన్ లోయలో సందర్శకులు తప్పించుకునేందుకు వీల్లేకుండా ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలను ఉగ్రవాదులు బ్లాక్ చేసినట్లు ప్రత్యక్ష సాక్షులు తమ వాంగ్మూలంలో తెలిపారు. ఇద్దరు ఉగ్రవాదులు ఎంట్రీ గేటు నుంచి లోపలికి ప్రవేశించినట్లు చెప్పారు. మరో ఉగ్రవాది ఎగ్జిట్ గేటు వద్ద ఎవరినీ బయటకు వెళ్లనీకుండా కాపలా కాసినట్లు తెలిపారు. తొలిసారి కాల్పులు మొదలైంది ఎగ్జిట్ గేటు వద్దే అని వివరించారు. దీంతో సందర్శకులు భయంతో ఎంట్రీ గేటువైపు పరుగులు తీయగా.. అక్కడ ఉన్న ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు పేర్కొన్నారు. ముందుగా ప్రవేశ ద్వారం వద్దకు వెళ్లిన టూరిస్ట్‌లను మహిళలు, పురుషులు రెండుగా విడిపోవాలని ఉగ్రవాదులు ఆదేశించారు. అయితే, అందుకు వారు నిరాకరించడంతో.. హిందూ, ముస్లింలు వేరు కావాలని చెప్పారు. అందుకు కూడా సందర్శకులు నిరాకరించారు. దీంతో వారు వరుసగా దాడులకు పాల్పడ్డారు. ఇక కాల్పులు జరిపే ముందు పర్యాటకులను కల్మా పఠించాలని కోరారు. కల్మా పఠించిన వారిని ఉగ్రవాదులు వదిలిపెట్టారు. ఇక ప్రవేశ ద్వారం నుంచి వచ్చిన నేవీ అధికారి లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్.. ఉగ్రవాదుల కాల్పులకు గురైన మొదటి వ్యక్తి. టూరిస్ట్ స్పాట్‌లోని టీ స్టాల్, ఫుడ్ స్టాల్ ప్రాంత



సమీపంలోనే అత్యధికంగా ప్రాణ నష్టం జరిగింది. దాడి అనంతరం ముగ్గురు ఉగ్రవాదులు సమీపంలోని అడవిలోకి పారిపోయినట్లు ప్రత్యక్షసాక్షులు తమ వాంగ్మూలంలో తెలిపారు. ఇక మరో ఉగ్రవాది దాడిలోపాల్గొన్న వారికి రక్షణ కల్పించేందుకు సమీపంలోని అడవిలో దాక్కొని ఉండొచ్చని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. దాడికి పాల్పడిన వారిలో ఇద్దరు ముష్కరులు సైనిక దుస్తులు ధరించగా.. ఒకరు సంప్రదాయ కశ్మీరీ డ్రెస్‌లో ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తమ వాంగ్మూలంలో వెల్లడించారు.

# కశ్మీర్‌లో స్లీపర్‌సెల్స్ యాక్టివ్.. ఇంటెలిజెన్స్ హెచ్చరిక

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం దాడి ఘటనతో అక్కడ భారత ఆర్మీ హైఅలర్ట్‌లో ఉంది. మరోవైపు.. కశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించడంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. ఈ నేపథ్యంలో 48 టూరిస్టు కేంద్రాలను జమ్ముకశ్మీర్ ప్రభుత్వం మూసివేసింది. వివరాల ప్రకారం.. పహల్గాం దాడి అనంతరం కశ్మీర? లోయలో స్లీపర్‌సెల్స్ యాక్టివేట్ అయినట్లు నిఘావర్గాలు తెలిపాయి. దీంతో, కశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో జమ్ముకశ్మీర్ ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. అనంతరం, కశ్మీర్‌లో ఉన్న 48 టూరిస్టు కేంద్రాలను ప్రభుత్వం మూసివేసింది. కశ్మీర్ వ్యాప్తంగా ఉన్న మొత్తం 87 టూరిస్టు కేంద్రాల్లో వీటిని మూసివేస్తున్నట్లు పేర్కొన్న అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా.. పహల్గాం ఉగ్రదాడి ఘటనపై జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటకులను పాశవికంగా హతమార్చిన ఘటనపై చర్చించేందుకు జమ్ముకశ్మీర్ శాసనసభ సోమవారం ప్రత్యేకంగా సమావేశమైంది. ఉగ్రదాడి మృతులకు సంతాపసూచకంగా సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది. ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించింది. పాశవికదాడిపై తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను వ్యక్తం చేస్తూ ఏకగ్రీవంగా ఓ తీర్మానాన్ని ఆమోదించింది.

**కశ్మీర్లో 48 టూరిస్ట్ 4 ప్రాంతాల మూసివేత**

దానికి ముందు సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ..






'బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పనిచేయలేకపోయాను. పహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టుకొని రాష్ట్ర హోదాను డిమాండ్ చేయాలి. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదు. గతంలో రాష్ట్ర హోదా అడిగాం.. భవిష్యత్తులో కూడా అడుగుతాం. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటు. ప్రజలు మాకు మద్దతు ఇస్తే.. ఉగ్రవాదం అంతమవుతుంది' అని పేర్కొన్నారు.

## సింధూ జలాల ఒప్పందం రద్దుతో..
# చీనాబ్ నదిలో పాకిస్థాన్‌కు తగ్గిన నీటి ప్రవాహం

న్యూఢిల్లీ: పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీని ఫలితంగా చీనాబ్ నదిలో నీటి ప్రవాహం తగ్గినట్లు గుర్తిస్తున్నారు. శాటిలైట్ చిత్రాల ద్వారా ఈ విషయం స్పష్టమైంది. ఇండియా నుంచి పాకిస్థాన్‌లోకి చీనాబ్ నది ప్రవహిస్తుంది. పాకిస్తాన్‌లోని సియాల్‌కోట్ వద్ద ఉన్న మరలా హెడ్‌వర్క్స్ బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని శాటిలైట్ చిత్రాల ద్వారా పసికట్టారు. ఒప్పందాన్ని సస్పెండ్ చేయడానికి ముందు ఏప్రిల్ 21వ తేదీన ఉన్న నీటి స్థాయిని, ఆ తర్వాత ఏప్రిల్ 26వ తేదీన బ్యారేజీ వద్ద ఉన్న నీటి స్థాయిని శాటిలైట్ చిత్రాల ద్వారా రిలీజ్ చేశారు. ఏప్రిల్ 26 తర్వాత బ్యారేజ్ వద్ద ఎక్కువగా బురుద, రాళ్లు పేరుకుపోయినట్లు గుర్తించారు. మరలా హెడ్‌వర్క్స్ వద్ద కొన్ని ప్రాంతాల్లో నీటి స్థాయి పూర్తిగా పడిపోయిందని, శాటిలైట్ చిత్రాల ద్వారా ఈ విషయం స్పష్టం అవుతున్నట్లు కల్నల్ వినాయక్ భట్ తెలిపారు. శాటిలైట్ చిత్రాలను విశ్లేషించే ఆయన వాటిని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన తర్వాత ఇండియాలో చీనాబ్ నది నీటి స్టోరేజీ పెరిగినట్లు అంచనా వేస్తున్నారు. చంద్ర, భాగా నదులు కలిసిన తర్వాత చీనాబ్ నదిగా మారుతుంది. మనాలీ, లేహ్ రూట్లో ఉన్న బరాలాచాలా పాస్ వద్ద ఆ నదులు కలుస్తాయి. చంబా మీదుగా నార్త్ వెస్ట్ రూట్లో చీనాబ్ నీరు జమ్మూకశ్మీర్‌లోకి ప్రవేశిస్తుంది. కిస్త్వార్, దోడా, రాంబన్, రియాసీ, జమ్మూ జిల్లాల మీదుగా ఆ నది ప్రవహిస్తుంది. ఆ తర్వాత పాకిస్థాన్‌లోని బవల్‌పుర్‌లో సట్లజ్ నదిలో కలుస్తుంది. ఈ నదిపై హైడ్రో పవర్‌ను అధిక స్థాయిలో ఉత్పత్తి చేస్తున్నారు. భారత్ వైపునే సుమారు ఏడు వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు. పాకిస్థాన్ వైపు చీనాబ్ నదిపై ఉన్న మరలా హెడ్‌వర్క్స్ బ్యారేజీ.. ఆక్నూర్ సెక్టార్‌లోని అంతర్జాతీయ బోర్డర్‌కు 8 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. దీనిపై ప్రధానంగా రెండు ఇరిగేషన్ లింకు కెనాల్స్ ఉన్నాయి. మరలా-రావి లింక్ కింద సుమారు 22 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుంది. ఇక బంబన్‌వాలా-రావి-బెడియాన్-దీపాల్‌పుర్ కెనాల్ కింద సుమారు 4200 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుంది. ఈ కెనాల్‌నే ఇచోగిల్ కెనాల్ అని కూడా పిలుస్తారు. హెడ్‌వర్క్స్, ఎంఆర్ఎల్ బ్యారేజీలను బ్రిటీష్ కాలంలో నిర్మించారు. 1906 నుంచి 1912 మధ్యలో వీటిని కట్టారు. పాకిస్థాన్‌లో ఉన్న గుర్జన్‌వాలా ప్రాంతానికి నీరు వెళ్తుంది. ఇక్కడ ప్రవహించే నీటికి మిలిటరీ ప్రాముఖ్యత కూడా ఉంటుంది. పాకిస్థాన్‌లో ఉన్న ఎక్కువ ఆర్మీ యూనిట్లు అన్నీ ఇక్కడ కెనాల్స్‌పై ఆధారపడుతుంటాయని రక్షణశాఖ నిపుణులు వెల్లడిస్తున్నారు. నీటి ప్రవాహం తగ్గడం వల్ల అది సైనిక సత్తాపై నేరుగా ప్రభావం పడే అవకాశాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు.




## పాక్‌ను దెబ్బకు దెబ్బ తీయాలి



**ఢిల్లీ:** పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో కీలక సమావేశం ప్రారంభమైంది. మంగళవారం ప్రధాని మోదీ నివాసంలో ప్రారంభమైన ఈ సమావేశానికి త్రివిధ దళాదిపతులు హాజరయ్యారు. వీరితో పాటు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్, సీడీఎస్ అనీల్ చౌహాన్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో గత బుధవారం భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల తీరుతెన్నులు ఎలా ఉన్నాయి. భద్రతా బలగాల మోహరింపు వంటి అంశాలపై చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు త్వరలో ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్రలో పాక్ కవ్వింపులు చర్యలకు పాల్పడితే ఎలాంటి చర్యలు తీసుకోవాలి. ఒకవేళ పాక్ కవ్వింపులకు పాల్పడితే రక్షణ పరంగా ఎలా తిప్పికొట్టాలి. ఓ వైపు రక్షణ పరంగా దెబ్బకొడుతూనే.. దౌత్య పరంగా ప్రపంచ దేశాల ఎదుట పాకిస్తాన్‌ను ఇరుకున పెట్టేలా ఎలా దెబ్బకు దెబ్బ తీయాలనే తదితర అంశాలపై ప్రముఖంగా చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## పహల్గాం మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఆర్థిక సాయం



**ముంబై:** పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మహారాష్ట్రకు చెందిన 6 కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మంగళవారంనాడు ప్రకటించారు. ఒక్కో కుటుంబానికి రూ.50 లక్షలు ఆర్థిక సాయం ఇస్తామని, వారి పిల్లల చదువులు, కుటుంబాల్లో అర్హులైన వారికి ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు. దేవేంద్ర ఫడ్నవిస్ అధ్యక్షతన మంగళవారంనాడిక్కడ జరిగిన మంత్రివర్గ సమావేశంలో పహల్గాం మృతుల కుటుంబాలకు తొలుత సంతాపం ప్రకటించారు. అనంతరం మృతుల కుటుంబాలను ఆదుకునేందుకు కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉగదాడి మృతుడు సంతోష్ జగదలే కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు క్యాబినెట్ నిర్ణయించింది.

జమ్మూకశ్మీర్ ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా

దీనికి ముందు, జమ్మూకశ్మీర్ ప్రభుత్వం పహల్గాం ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున, తీవ్రంగా గాయపడిన వారికి రూ.2 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.1 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించింది.

## ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల దోపిడీకి చెక్

**ఢిల్లీ :** ప్రైవేట్ స్కూళ్లల్లో అడ్డగోలు ఫీజుల దందాపై చరిత్రలో తొలిసారి ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం ఢిల్లీ స్కూళ్లలో ఫీజులు ఎంత మేరకు ఉండాలనే అంశంపై ప్రభుత్వం విధివిధానాల్ని ఖరారు చేసింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోనుంది. ఫీజుల స్థిరీకరణ,నియంత్రణ బిల్లు- 2025పై ఢిల్లీ కేబినెట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో పలు స్కూల్స్ ఏకపక్షంగా ఫీజుల పెంచుతున్నారంటూ వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఢిల్లీ కేబినెట్ మంగళవారం పాఠశాల ఫీజులను నియంత్రించడానికి చట్టాన్ని ఆమోదించింది. అనంతరం ఢిల్లీ సీఎం రేఖా గుప్తా మీడియాతో మాట్లాడారు. నా ఆనందానికి అవధుల్లేవు.ఢిల్లీ ప్రభుత్వం ధైర్యమైన నిర్ణయం నిర్ణయం తీసుకుంది. పలు స్కూల్స్ ఏకపక్షంగా ఫీజుల పెంచుతున్నారంటూ వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఢిల్లీ కేబినెట్ మంగళవారం పాఠశాల ఫీజులను నియంత్రించడానికి ఒక చట్టాన్ని ఆమోదించింది. ఢిల్లీ ప్రభుత్వం చారిత్రాత్మక,సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. ఫీజుల స్థిరీకరణ,నియంత్రణ బిల్లు- 2025 ముసాయిదా బిల్లును ఈరోజు కేబినెట్ ఆమోదించిందని మీకు చెప్పడానికి నేను చాలా సంతోషంగా ఉన్నాను'అని అన్నారు. ఢిల్లీలోని 1,677 పాఠశాలలు ఎయిడెడ్, నాన్-ఎయిడెడ్ లేదా ప్రైవేట్ అయినా, ఫీజులకు సంబంధించిన పూర్తి మార్గదర్శకం, విధానాన్ని నిర్ణయిస్తారు. చరిత్రలో మొదటిసారిగా, అటువంటి బిల్లును ప్రభుత్వం రూపొందిస్తోందన్నారు. విద్యా మంత్రి ఆశిష్ సూద్ మాట్లాడుతూ, కొత్త నిబంధనలను అమలు చేయడానికి మూడు కమిటీలను ఏర్పాటు చేస్తామని, పాఠశాల మౌలిక సదుపాయాల ఆధారంగా మూడు సంవత్సరాల పాటు ఫీజులను ప్యానెల్లు నిర్ణయిస్తాయని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా నిర్ణయం తీసుకునే ప్రక్రియలో పాల్గొంటారని చెప్పారు. ఈ నెల ప్రారంభంలో ఢిల్లీలోని పలు స్కూళ్లు ఏకపక్షంగా ఫీజులు వసూలు చేస్తున్నాయంటూ తల్లి దండ్రుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి.ఫిర్యాదులతో పలు పాఠశాలలకు ఢిల్లీ ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. తన ప్రభుత్వం పారదర్శకత, పిల్లల విద్యా హక్కు రక్షణకు కట్టుబడి ఉందని ఆ సమయంలో సీఎం రేఖా గుప్తా స్పష్టం చేశారు.

## ముక్కంటి హుండీ ఆదాయం రూ.1.95కోట్లు

(శ్రీకాళహస్తి, స్వర్ణసాగరం)



శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,95,63,129లు వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో మంగళవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు... పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పై ఆదాయంతో పాటు 47.100గ్రాముల బంగారం, 702.100కిలోల వెండి, 158నోట్లు విదేశీ కరెన్సీ వచ్చింది. గత నెల 27వ తేదీ నుంచి 33 రోజుల వ్యవధిలో ఈ ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

**న్యూఢిల్లీ,**

పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా.. ఎలాంటి దాడులైనా చేసేందుకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చామని.. ఎక్కడ (టార్గెట్), ఎప్పుడు (టైమింగ్), ఎలా (మోడ్) చేయాలో నిర్ణయించే అధికారం కూడా వాటిదేనని ప్రధాని మోదీ అన్నారు. మంగళవారం ఇక్కడ తన నివాసంలో అత్యున్నత స్థాయి రక్షణ సమావేశం నిర్వహించిన ప్రధాని మోదీ.. భారత దళాల శక్తిసామర్థ్యాలపై తనకు పూర్తి విశ్వాసం ఉన్నదని స్పష్టం చేశారు. ప్రధాని నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, త్రివిధ దళాధిపతులు, మహా దళపతి (చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్–సీడీఎస్) అనిల్ చౌహాన్, జాతీయ భద్రత సలహాదారు అజిత్ డోభాల్ పాల్గొని పలు కీలక అంశాలపై చర్చించారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలన్నది జాతీయ సంకల్పమన్న ప్రధాని.. పహల్గాంలో పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులను, దాడి కుట్రదారులను, వారిని పెంచి పోషిస్తున్నవారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని.. వారి ఊహలకు కూడా అందనంత అత్యంత కఠినమైన శిక్ష విధిస్తామని హెచ్చరించినట్టు సమాచారం. కాగా.. జూలైలో జరిగే అమర్‌నాథ్ యాత్రకు రక్షణ ఏర్పాట్లు ఎలా చేయాలి, దేశంలో కీలకమైన ప్రాంతాల్లో ఉగ్రవాద దాడులు జరగకుండా ఎలా నిరోధించాలి, పాక్ కవ్వింపు చర్యలకు ఏ విధంగా బదులు నివ్వాలి, అంతర్జాతీయంగా పాక్‌ను ఏకాకి ఎలా చేయాలనే అంశాలపై కూడా ఈ భేటీలో విస్తృతంగా చర్చించినట్లు తెలిసింది. అలాగే.. జమ్ము జిల్లాలోని అఖ్నూర్ సెక్టార్‌లో నియంత్రణ



రేఖ వద్ద కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి పాక్ సైన్యాలు వరుసగా ఐదోసారి కాల్పులు జరిపిన వైనంపైనా చర్చించారు. రక్షణ శాఖకు చెందిన విభాగాలపై పాకిస్తాన్ సైబర్ దాడుల గురించి కూడా ఈ సమావేశంలో ప్రధానంగా ప్రస్తావించారు.శ్రీనగర్, రాణిఖేడ్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూళ్లు, ఆర్మీ గృహ సంక్షేమ సంస్థ, తదితర సంస్థల వెబ్‌సైట్లను ఐవోకే హ్యాకర్ పేరిట పాక్ హ్యాక్ చేసింది. ఆ వెబ్‌సైట్ల హోం పేజీలో 'సైట్ హ్యాక్‌డ్' అన్న వాక్యాలతో పాటు పాకిస్థాన్ జెండా, ముసుగుతో ఒక ఆగంతకుడి చిత్రం కనపడుతున్నాయి. ఈ భేటీకి ముందు.. కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నేతృత్వంలో ఒక అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. ఆ భేటీకి మూడు పారామిలటరీ దళాల అధిపతులు, రెండు భద్రత సంస్థల సీనియర్ అధికారులు హాజరయ్యారు. అయితే, ఆ సమావేశం అజెండా ఏమిటో అధికారికంగా వెల్లడించలేదు.

# ఆర్థిక ప్రగతికి మద్దతివ్వండి

-మొదటిపేజీ తరువాయి

అమరావతి

రాష్ట్ర ఆర్థిక ప్రగతికి బ్యాంకులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. రాష్ట్రానికి భారీగా ప్రాజెక్ట్‌లు వస్తున్నాయని, స్వర్ణాంధ్ర–2047 విజన్‌కు అనుగుణంగా పని చేస్తూనే.. 2029కల్లా పూర్తి చేయాల్సిన ప్రాజెక్ట్‌లు, లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి పెట్టామని, వీటన్నింటికీ బ్యాంకులు సహకారం అందించాలన్నారు. మంగళవారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 231వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్‌ఎల్‌బీసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 6,60,000 కోట్లతో రూపొందించిన వార్షిక రుణ ప్రణాళికను సీఎం ఆవిష్కరించారు. అలాగే 2024–25లో సాధించిన ఫలితాలపై బ్యాంకింగ్ అధికారులతో చర్చించిన సీఎం.. వంద శాతం లక్ష్యాలను అధిగమించి, దక్షిణ భారతదేశంలోనే మేటిగా ఉన్నందుకు వారిని అభినందించారు. అలాగే 2025–26 లక్ష్యాలను సీఎం చంద్రబాబు నిర్దేశించారు. ఏరంగం పురోగతి సాధించాలన్నా బ్యాంకుల మద్దతు తప్పనిసరి అని చెప్పారు. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు బ్యాంకులు అవసరమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలని చెప్పారు. ఆర్థికాభివృద్ధిలో విశాఖ అనూహ్య పురోగతి సాధిస్తోందని, పారిశ్రామికంగానూ అభివృద్ధి చెందుతోందని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అమరావతిని వేదికగా చేస్తున్నామని, అటు రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలను సైతం బలోపేతం చేసేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయంతో మత్స్యకారులు నష్టపోతున్నందున వారికి నేరుగా రుణాలు ఇవ్వాలని కోరారు. సముద్ర ఆర్థిక వ్యవస్థలో ఎన్నో అవకాశాలున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు సాధించవచ్చునని చెప్పారు. దీనికి బ్యాంకర్ల మద్దతు చాలా అవసరం అన్నారు. డ్వాక్రా మహిళలు, కౌలు రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఎదుగుదలకు ప్రత్యేకంగా ఏం చేయ గలం అనేది బ్యాంకర్లు ఆలోచించాలని చెప్పారు. 2025–26లో నిర్దేశించుకున్న రుణప్రణాళిక లక్ష్యాలను అధిగమిం చేందుకు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. తాను ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడల్లా తరచూ ఎస్‌ఎల్‌బీసీ



సమావేశాలు నిర్వహించడానికి ప్రధాన కారణం.. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బ్యాంకుల మద్దతు కూడగట్టేందుకేనని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సేవలు, పరిశ్రమల రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని, కానీ రాష్ట్ర విభజన తర్వాత ప్రాధాన్యతలు మారాయని తెలిపారు. ఏపీవ్యవసాయరంగ ఆధారితరాష్ట్రం కావడం, దీనిపై ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తుండటంతో వ్యవసాయ రంగానికి అండగా నిలిచామని చంద్రబాబు చెప్పారు.

**సీఎం ఆశయాల మేరకు రుణ ప్రణాళికలు: బ్యాంకర్లు**

ఇంటికో ఎంటర్‌ప్రెన్యూర్‌ను తీసుకురావాలన్న సీఎం చంద్రబాబు ఆశయం మేరకు వార్షిక రుణప్రణాళికలు అమలు చేస్తున్నామని సమావేశంలో బ్యాంకర్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కచ్చితంగా లక్ష్యాన్ని అధిగమిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, స్వయం సహాయక బృందాల కు రుణాలు విరివిగా అందిస్తామని, విద్యా, గృహనిర్మాణాల విషయంలో ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, పయ్యా వుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, ఎస్‌ఎల్‌బీసీ ప్రెసిడెంట్ మణిమేఖలై, పలువురు బ్యాంకర్లు, ఆర్బీఐ అధికారులు పాల్గొన్నారు.

**22 శాతం రుణ లక్ష్యం పెంపు**

రాష్ట్ర రుణ ప్రణాళిక లక్ష్యం 2024–25లో రూ. 5,40,000 కోట్లు ఉండగా, 2025–26లో 22% అధికంగా రూ. 6,60,000 కోట్లకు పెంచారు. ఇందులో వ్యవసాయరంగ లక్ష్యం రూ.3,06,000 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ. 1,28,000 కోట్లు ఉండగా, మొత్తం ప్రాధాన్యత రంగానికి రూ. 4,58,000 కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు రూ. 2,02,000 కోట్లు రుణ లక్ష్యంగా బ్యాంకర్ల కమిటీ నిర్దేశించింది. 2024–25లో లక్ష్యాన్ని అధిగమించి, రూ. 6,83,672 కోట్ల రుణాలు ఇచ్చినట్లు బ్యాంకర్ల కమిటీ వివరించింది. వార్షిక లక్ష్యంలో ఇది 127% వృద్ధి అని తెలిపింది. ఇందులో ప్రాధాన్యత రంగానికి రూ. 4,14,824 కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు రూ. 2,68,848 కోట్లు అందించగా, గతేడాది వ్యవసాయ రంగానికి రూ. 2,64,000 కోట్ల రుణ లక్ష్యంలో 116% వృద్ధి సాధించామని, ఖరీఫ్‌లో రూ. 1,69,797కోట్లు, రబీలో రూ.1,37,291 కోట్లు రుణాలిచ్చామని బ్యాంకర్లు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ఎంఎస్ఎంఈలు రంగానికి భారీఎత్తున రుణ ప్రణాళికఅమలు చేయగా, గతేడాది రూ. 87 వేల కోట్ల లక్ష్యానికి రూ. 95,620 కోట్లు రుణాలు ఇచ్చి, 110% వృద్ధి సాధించారు.

# ఇప్పుడు సజ్జలే టార్గెట్టా...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరసగా అరెస్ట్ లు జరుగుతున్నాయి. ఐపీఎస్ లతో పాటు రాజకీయ నేతలు కూడా ఇప్పటికే జైలుకు వెళుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో తమను ఇబ్బందులు పెట్టిన వారిపై పాత కేసులు తోడి మరీ లోపలికి పంపుతున్నారు. వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళి, నందిగం సురేష్ తో పాటు తాజాగా ఐపీఎస్ అధికారి సీతారామాంజనేయులు ఇలా ఒక్కొక్కరు కీలక నేతలు జైలుకు వెళ్లి వస్తున్నారు. వీరిలో కొందరు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు రాగా, మరికొందరు జైళ్లలోనే మగ్గుతున్నారు. అయినా సరే.. గతంలో కీలకంగా మారిన వారందరిపైనా వరస కేసులు నమోదవుతుండటంతో ఇప్పుడు అందరి వేళ్లూ సజ్జల రామకృష్ణారెడ్డి వైపు చూపుతున్నాయి.. సజ్జల రామకృష్ణారెడ్డి గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారు. ఆయనకు అప్పటి విపక్షాలు సకల శాఖ మంత్రిగా కూడా పేరు పెట్టారు. ప్రధానంగా హోం శాఖను ఆయన చెప్పుచేతల్లో ఉంచుకుని మరీ నాడు టీడీపీ నేతలను, కార్యకర్తలపై కేసులు పెట్టడమే కాకుండా, సాక్షాత్తూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు యాభై మూడు రోజుల పాటు రాజమండ్రి జైల్లో ఉండటానికి కూడా సజ్జల డైరెక్షన్ అని టీడీపీ నేతలు బలంగా నమ్ముతున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ స్కిల్ డెవలెప్ మెంట్ స్కామ్ ను బయటకు తీసుకు వచ్చి నాడు సీఐడీ, ఇతర పోలీసు అధికారులతో మాట్లాడి చంద్రబాబు అరెస్ట్ వెనక సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారని టీడీపీ అగ్రనేతలే భావిస్తున్నారు కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకూ సజ్జల రామకృష్ణారెడ్డి పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలో తెలుగు తమ్ముళ్లే నిరసనను వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు ప్రభుత్వ పెద్దలకు కూడా సజ్జల రామకృష్ణారెడ్డి విషయంలో ఏమీ చేయలేకపోతున్నామన్న బాధ కనిపిస్తుంది. అయితే చట్టప్రకారంగా, అన్ని ఆధారాలను సేకరించిన తర్వాతనే ముందుకు వెళితేనే న్యాయస్థానాల్లో కూడా సజ్జలకు వెసులుబాటు లభించదన్న అంచనాలతో అధికారులు చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి కూటమి పార్టీలకు కొరకరాని కొయ్యగా మారిన తరుణంలో ఆయన అరెస్ట్ ఎప్పుడు అన్నది ప్రతి రోజూ సోషల్ మీడియాలో టాపిక్ గానే మారింది. కొసరు నేతలకు కోరి పదవులు ఇస్తారా ఏంది? బలమైన చట్టం ఉన్న... అదే సమయంలో సజ్జల రామకృష్ణారెడ్డి తనపై నమోదవుతాయన్న కేసుల విషయంలో ముందస్తు బెయిల్ ను న్యాయస్థానం నుంచి తెచ్చుకుని కొంత ఊరట చెందుతున్నారు. అయితే తాజాగా సజ్జల రామకృష్ణారెడ్డి చుట్టూ ఉచ్చు బిగించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అటవీ భూముల ఆక్రమణలో సజ్జల కుటుంబం ప్రమేయం ఉందని అధికారులు దాదాపు నిర్ధారణకు వచ్చారు. అటవీ శాఖ చట్టాలు చాలా బలంగా ఉంటాయి. అందుకే సజ్జల రామకృష్ణారెడ్డిని ఈ కేసులో అరెస్ట్ చేస్తారన్న ప్రచారం ఊపందుకుంది. చింతకొమ్మదిన్నె మండలం మద్దిమడుగు రిజర్వు ఫారెస్ట్ లో అడవిని నరికి అడ్డంగా సజ్జల ఫ్యామిలీ దున్నేసిందన్న ఆరోపణలున్నాయి. అరవై ఎకరాల ఫారెస్ట్ భూమి ఆక్రమించారంటూ అటవీ, రెవెన్యూ శాఖల నివేదిక కూడా ఇవ్వడంతో ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డిని ఎప్పుడైనా అరెస్ట్ చేసే అవకాశముందన్న వార్తలు వస్తున్నాయి. యాభై ఎకరాలు ఆక్రమణకు గురైందని అటవీశాఖ చెప్పడంతో ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. రెవెన్యూ, అటవీశాఖ అధికారులు లోతుగా సర్వే చేసి పూర్తి స్థాయిలో కేసులు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నారు.

## మీరే పార్టీ.. పార్టీయే మీరు:

-మొదటిపేజీ తరువాయి

గొంతులేని వారికి బాసటగా నిల్చేది ఎప్పుడైనా మనమే. ప్రతి సమస్యలోనూ మనం బాధితులకు తోడుగా ఉంటాం. తొలి నుంచి అలా నిలుస్తోంది, ఆ పని చేస్తోంది ఒక్క వైయస్ఆర్‌సీపీనే. రాష్ట్రంలో ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. ఆయన చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లోనూ విధ్వంసమే కొనసాగుతోంది. ఈ పరిస్థితుల్లో మీ జిల్లాలో పార్టీ ఓనర్‌షిప్ మీదే. అందుకే ప్రజా సంబంధిత అంశాల్లో చొరవ చూపాలి. అంతేకానీ, ఒకరి ఆదేశాల కోసం ఎదురు చూడొద్దు. మీకు మీరుగా స్వచ్ఛందంగా కదలాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిని స్వయంగా కలవాలి. అలా వారితో కలిసి మొదట కదలాల్సిందే మీరే అన్న విషయం గుర్తుంచుకొండి.

మీమీ జిల్లాల్లో పార్టీ మీద మీకు పట్టు ఉండాలి. పార్టీ బలోపేతం కోసం గట్టిగా కృషి చేయాలి. బాధ్యతల నుంచే అధికారం వస్తుంది. పార్టీకి జిల్లాల్లో మీరే సర్వం. జిల్లాల్లో అన్ని స్థానాల్లో పార్టీని గెలిపించాల్సిన బాధ్యత మీది. మనసా వాచా కర్మేణా అదే తలంపుతో పార్టీని నడపాలి. జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో పార్టీని గెలిపించడంలో మీదే కీలక పాత్ర. దీని కోసం ఏం చేయాలన్న దానిపై వ్యూహంతో కదలండి. గట్టిగా పని చేయండి. బాధితులకు మనం ఎప్పుడూ అండగా ఉండాలి. మనమంతా రాజకీయ నాయకులం. మన జీవితాలను రాజకీయాల కోసం పెట్టామనే విషయం మరిచిపోవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ మనం వెనకడుగు వేయకూడదు. ప్రతిపక్షంగా మనకు వచ్చిన అవకాశాలను వదిలి పెట్టకూడదు. జిల్లాస్థాయిలో ప్రజా సంబంధిత అంశాలను మీరు బాగా వెలుగులోకి తీసుకు వస్తేనే ప్రజలకు దగ్గరవుతాం.

**ఏడాదిలోపే కూటమి ప్రభుత్వంపై..:**

మామూలుగా రెండు, మూడేళ్ళైతే కానీ ప్రభుత్వ వ్యతిరేకత బయటకు కనిపించదు. కాని ఏడాదిలోపే ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్రంగా ఉంది. అందుకే యుద్ధ ప్రాతిపదికన కమిటీ నిర్మాణం పూర్తి చేయాలి. దీని తర్వాత పార్టీ పరంగా మీకూ, నాకూ పూర్తిగా పని ఉంటుంది. అందరం కలిసికట్టుగా పార్టీపరంగా కార్యక్రమాలు బలంగా ముందుకు తీసుకెళ్లాలి. అందుకే పార్టీ పరంగా నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలి. సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లాల అధ్యక్షులతో పాటు, పార్టీ స్టేట్ కో%–%ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, పార్టీ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, పీవీ మిధున్‌రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, జి.శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ కమిటీ

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడారు. ప్రజా ఫిర్యాదులపై ఈ శాసనసభ కమిటీ మొదటి సమావేశం విశాఖలో ఏర్పాటు చేశామని రఘురామరాజు అన్నారు. ఆ కమిటీ విధి విధానాలపై ప్రజలు, ఎమ్మెల్యేలకు కూడా అవగాహన లేదని చెప్పారు. ఈ కమిటీని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు మీడియా ముందుకు వచ్చామని అన్నారు. ఏ ఫిర్యాదు నైనా శాసనసభ్యుల ద్వారా రిఫర్ చేయాలని సూచించారు. ఆయా సమస్యలపైన తమ కమిటీలో చర్చించి, సంబంధిత అధికారులకు లేఖలు పంపిస్తామని తెలిపారు. చర్యలకు రిఫర్ చేస్తామని... కానీ నేరుగా చర్యలు తీసుకునే అధికారం కమిటీకి లేదని స్పష్టం చేశారు. ఇప్పటికీ కొన్ని పిటిషన్లు తమ దృష్టికి వచ్చాయని... అయితే సుమోటోగా కేసులు తీసుకునే అధికారం తమకు లేదని చెప్పారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఈ కమిటీ ఉందన్నారు. ఈ కమిటీని పటిష్టంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని రఘురామరాజు వెల్లడించారు.

## యుద్ధ పరిస్థితులు వచ్చినా సిద్ధంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి



షికారుకు వచ్చినట్లు వచ్చి పర్యాటకులను వేటాడారని.. ఐడీ కార్డులు అడిగి హిందువా, ముస్లింవా అని అడిగి మరీ అత్యంత క్రూరంగా అమాయకుల ప్రాణాలు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిహద్దు భద్రత అత్యంత అవసరమన్నారు. నిరాయుధులతో యుద్ధం చేయకూడదని తెలిపారు. ఎంతో నమ్మకంతోనే కశ్మీర్ పర్యటనకు వెళ్లారన్నారు. కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఉన్నంత వరకు ప్రశాంతంగా ఉందని.. అధికారం రాష్ట్రం చేతిలోకి వెళ్లగానే ఇలాంటి ఘటన జరిగిందన్నారు. ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడించారు. లక్షలాదిమంది కశ్మీరీ పండిట్లు వలస వెళ్లిపోయారని తెలిపారు. అప్పటి నుంచి కశ్మీర్ మండుతూనే ఉందన్నారు. కశ్మీర్ భారత్‌లో భాగమే.. ఎప్పటికీ అంతే అని స్పష్టం చేశారు. భారత్‌లో ఉండి పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పాకిస్థాన్‌పై ప్రేమ ఉన్నవారు ఆ దేశం వెళ్లిపోవచ్చని అన్నారు. మతం అడిగి చంపేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతుంటే నమ్మరెందుకని ప్రశ్నించారు. అతిమంచితనం కూడా మంచిది కాదని అభిప్రాయపడ్డారు. కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా.. అతి సహనం కూడా ప్రమాదకరమన్నారు. పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించామని గుర్తుచేశారు. జనసేన ఉన్నది తెలుగు రాష్ట్రాల్లోనే.. కానీ మాది జాతీయ విధానమని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదులను ఎదుర్కోవాలంటే ధైర్యంతో కూడుకున్న పని అని అన్నారు. హిందువులకు ఉన్నది ఒక్కటే దేశమని.. ఇక్కడ కూడా హిందువులనే టార్గెట్ చేస్తే ఎక్కడికి పోవాలని అన్నారు. హత్య చేసి మోదీకి చెప్పుకోండి అన్నారని.. పర్యాటకులు చెబుతున్నారని తెలిపారు.

**రూ.50లక్షల పరిహారం**

ఉగ్రదాడిలో చనిపోయిన మధుసూదన్ కుటుంబానికి పరిహారం ప్రకటించారు పవన్. జనసేన పక్షాన మదుసూదన్ కుటుంబానికి యాభై లక్షలను ప్రకటించారు. అతని కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 'మనం ఏదొక రూపంలో ప్రాణాలు కోల్పోతాం. అది దేశంకోసం అయితే... మన మరణానికి ఒక అర్ధం ఉంటుంది. మదుసూదన్ కుటుంబం ఆ పరిస్థితి నుంచి బయటకు రావడం చాలా కష్టం. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారందరికి జనసేన పక్షాన నివాళి అర్పిస్తున్నాం' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకు ఉదయ్ ప్రయాణం స్ఫూర్తిదాయకం: సీఎం చంద్రబాబు, లోకేశ్



**అమరావతి:** ప్రకాశం జిల్లాకు చెందిన ఉదయ్‌కృష్ణారెడ్డి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకు చేసిన ప్రయాణం అభినందనీయమని సీఎం చంద్రబాబు మంత్రి లోకేశ్ అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ధైర్యం, అవిశ్రాంత కృషి ఉంటే ఏ కల కూడా పెద్దది కాదని ఉదయ్ రుజువు చేశారని సీఎం పేర్కొన్నారు. కష్టపడేవారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ అధికారిగా ఉదయ్ ఎదిగారని లోకేశ్ కొనియాడారు. ఆయన ప్రయాణంలో ధైర్యసాహసాలు, త్యాగం, అవిశ్రాంత సంకల్పం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఉల్లపాలేనికి చెందిన ఉదయ్‌కృష్ణారెడ్డి.. ఇటీవల వెల్లడైన సివిల్స్ ఫలితాల్లో 350వ ర్యాంక్ సాధించారు.

స్వర్ణసాగరం



తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 29

ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కోరారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ చాంబర్లో చైర్మన్ విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం "డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ మ్యారేజ్ స్కీం" అనే పథకం కింద కులాంతర వివాహాలకు 2.5 లక్షలు ఆర్థిక సహాయం రెండు దఫాలుగా ఇచ్చే విధంగా ఉత్తర్వులు మంజూరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం డాక్టర్ అంబేద్కర్



ఫౌండేషన్ మ్యారేజ్ స్కీమ్ ను ప్రారంభించింది. తొలిసారి కులాంతర వివాహం చేసుకున్న జంటలకు 2.5 లక్షల ఆర్థిక సహాయం రెండు వాయిదాలలో అందజేయబడుతుంది .దంపతులలో ఒకరు S.C. మరొకరు ఇతర కులానికి చెందినవారు అయి ఉండాలి.వార్షిక ఆదాయం 5 లక్షలకు మించి ఉండరాదు. కావున కులాంతర వివాహములు చేసుకుని లేదా చేసుకోబోవు వారు గాని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. అలాగే మన రాష్ట్ర ప్రభుత్వం తే.01.12.2023 నుండి , 31.10.2024ది మధ్యకాలంలో 60 ఏళ్ల నిండిన భర్తకి పెన్షన్ వస్తు చనిపోయి ఉన్నట్లయితే వాళ్ల భార్యకి స్పౌస్ పెన్షన్ కి అప్లై చేయడానికి అవకాశం ఇచ్చి ఉన్నారు. ఈ పెన్షన్ కేవలం భర్తకి పెన్షన్ వస్తు భర్త చనిపోతే ఆ భార్యకు మాత్రమే పెన్షన్ కొరకు అప్లై చేసుకోవడానికి తెలిపి ఉన్నారు.కావున అర్హులైన వారు వెంటనే రెండు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కోరినారు.

# శ్రీ జ్వాలాముఖి ఆలయంలో దక్షిణామూర్తికి అభిషేకాలు





## అధిక సంఖ్యలో భక్తులు

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 29

మండలంలోని వరిగొండ శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో మంగళవారం పరమశివునికి అత్యంత ప్రీతిపాత్రులు దక్షిణామూర్తికి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించారు అభిషేకాలు నిర్వహించారు ఆలయ అర్చకులు శ్రీనివాస్ లుకృష్ణ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో అభిషేకాలు జరిపారుఈ ఆలయానికి మంగళవారం శుక్రవారం ఇతర పర్వదినాలలో సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ప్రధానంగా మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి శక్తి మాతను దర్శించి మొక్కులు తీర్చుకుంటున్నారుఈ గ్రామ స్థానిక నేతఆలయ అభివృద్ధికి తన వంతుసాయ శక్తులాకోడూరు శ్రీనివాసుల రెడ్డిదంపతులు కృషి చేస్తున్నారు.ఆలయంలో భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు ప్రత్యేక గదులఏర్పాటు ఇతర వసతులు కల్పించడంలో ఆయన కృషిని శ్రీ జ్వాలాముఖి భక్తులు హర్షిస్తున్నారు

# గణనాథుని సేవలో శ్రీలంక దేశ మాజీ ప్రధాని మహిందా రాజపక్సె




కాణిపాకం, ఏప్రిల్ 29 స్వర్ణ సాగరం

గణనాథుని సేవలో శ్రీలంక మాజీ ప్రధాని మహీందా రాజపక్సె , కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న శ్రీలంక దేశ మాజీ ప్రధాని మహీందా రాజపక్సే , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

# బంగారుపాళ్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులను ప్రారంభం





బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 29

పూతలపట్టు నియోజకవర్గంబంగారుపాళ్యం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులను బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.జయప్రకాష్ నాయుడుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనతోనే దేశం రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఇందులో భాగంగా బంగారుపాళ్యం మండలానికి దాదాపు 200 కుట్టు మిషన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు 75 రోజుల పాటు జరిగే ఈ శిక్షణ తరగతులను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల శ్రేయస్సు కోరి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే ఘనత ఒక్క సీఎం చంద్రబాబు నాయుడు కు మాత్రమే దక్కుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబిగా మారితేనే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చేందుతుందని మహిళల కోసం అనేక ఉపాధి అవకాశాలు తీసుకొస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్,ఎం ఈ ఓ నాగేశ్వరావు,టిడిపి ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్,క్లస్టర్ ఇంచార్జ్ ఎన్.పి.ధరణీ నాయుడు, చిత్తూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కోకా ప్రకాష్ నాయుడు,కొకా హరి, హేమచంద్ర నాయుడు,సురేంద్ర నాయుడు.రాజేంద్ర నాయుడు మరియు మండల నాయకులు, అధికారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు

కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 29



కోట మండల ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో మంగళవారం కోట ఎంపీపీ దాసరి అంజమ్మ, జడ్పీటీసీ దాసరి కోటయ్యలు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందితో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవికాలం నేపథ్యంలో ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా తమ కార్యాలయ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు వారు తెలిపారు.తమ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వస్తున్న ప్రజలు, అర్జీదారుల దాహార్తిని తీర్చేందుకు ఇక్కడ చలివేంద్రాన్నిఏర్పాటుచేసినట్లు వారు చెప్పారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతిఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వేసవితాపంలో చలివేంద్రాలు కొంత ఉపశమనం కలిగిస్తాయన్నారు. ప్రజలందరూ వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోట ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియూసి పోరాట ఫలితం పంచాయతీ కార్మికుల పనిముట్ల పంపిణీ

## రేణిగుంట పంచాయతీ కార్మికులకు అందిన పనిముట్లు

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 29

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రేణిగుంట గ్రామపంచాయతీ వర్కర్స్ అనేక దఫాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది . అధికారులు హామీలు ఇచ్చారు తప్ప అమలు జరగలేదు అందువలన ఏప్రిల్ నెల రెండవ వారంలో పెద్ద ఎత్తున పనులు ఆపి సమ్మె నిర్వహించగా ఇంచార్జ్ డిఎల్పిఓ సురేష్ నాయుడు సమక్షంలో జరిగిన చర్చలలో ఈనెల ఆఖరులోపు పంచాయతీ కార్మికులందరికీ పనిముట్లు అందజేస్తామని ఇచ్చిన హామీ మేరకు పంచాయితీ సర్పంచ్ మరియు ఈవో సమక్షంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు కొబ్బరి నూనె సోపులు చెప్పులు తదితర పని ముట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటి యుసి రేణిగుంట మండల కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ 24 నెలలుగా పెండింగ్లో ఉన్న పీఎఫ్ అడ్జస్మెంట్లు పూర్తి చేయాలని ఇచ్చిన మాట ప్రకారం మే నెలలో ఏప్రిల్ నెల జీతం పెంచి ఇవ్వాలని కార్మికుల సంఖ్యలు పెంచాలని కార్మికుల సమస్యల పరిష్కారానికి సురేష్ నాయుడు



సమక్షంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, రేణిగుంట పంచాయతీ కార్మికులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని ఇల్లు కట్టుకోవడానికి రుణ సదుపాయం కల్పించాలని, ఈఎస్ఐ సౌకర్యం ఏర్పాటు చేయాలని, పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రకళ సుబ్బరాజు రమణ గంగా మరియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి సెల్వ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మగుంటకు వెళ్లే రోడ్డులో ప్రయాణం నరకప్రాయం



కనిగిరి స్వర్ణసాగరం ఏప్రిల్ 29

కనిగిరి నుండి తుమ్మగుంటకు వెళ్లే రోడ్డు ప్రమాదకరంగా మారి ప్రయాణికులకు ఆందోళనకు గురిచేస్తుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు.గత ప్రభుత్వం హయామంలో ఈ రోడ్డును తారు రోడ్డుగా మార్చేందుకు నిర్మాణ పనులు ప్రారంభించారు.రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభంలోనే నిలిచిపోయాయి.దీంతో కంకర రాళ్లతో వాహనాలు రాకపోకలు ఇబ్బందికరంగాను ప్రమాదంగా మారింది. ప్రజలు ఈ రోడ్డులో ప్రయాణించడానికి నరకయాతలతో భయపడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డును పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# రాయితీని సద్వినియోగం చేసుకోవాలి



## విద్యుత్ శాఖ ఏఈ పవన్ కుమార్

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 29

అదనపు విద్యుత్ లోడును చెల్లింపు చేస్తే 50 శాతం రాయితీ ఇస్తామని కనిగిరి విద్యుత్ శాఖ ఏఈ పవన్ కుమార్ తెలిపారు. ఎక్కువ గృహోపకరణాలు వాడే వినియోగదారులు వాటి సంఖ్య ప్రకారం అదనపు లోడ్ చెల్లించాలని కోరారు.అలా సిబ్బందికి సహకరించని వారికి తనిఖీలు అనంతరం జరిమానాలు విధిస్తామని ఆయన స్పష్ట చేశారు.

# బుద్ధ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 29

బుద్ధ పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేకంగా ఆర్టీసీ సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్లు కనిగిరి ఆర్టీసీ డిపో మేనేజర్ నయాన బేగం మంగళవారం తెలిపారు. కాణిపాకం గోల్డెన్ టెంపుల్ కంచి క్షేత్రాలకు మే నెల పదవ తేదీన ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు.భక్తులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# టిడిపి నేతల పరామర్శ



పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 29.

మండల కేంద్రమైన పెళ్లకూరుకు చెందిన కోట బుజ్జమ్మ (80) కుటుంబ సభ్యులను మంగళవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు పేరం రమేష్ నాయుడు, పేరం మధునాయుడు, మోహన్ రెడ్డి, దస్తగిరి సాహెబ్ పరామర్శించారు. బుజ్జమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో పలువురు నేతలు బుచ్చమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట సుబ్బారావు, రత్నయ్య, హరిబాబు, వెంకటేశ్వర్లు, పోలయ్య తదితరులు ఉన్నారు.

# ఆట పాటలతో విద్య

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 29



కనిగిరి గ్రంధాల శాఖ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత విజ్ఞాన తరగతులలో రెండవ రోజు భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఆటపాటలతో విద్యను బోధించడం జరిగింది ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ బాషా హాజరై ప్రసంగిస్తూ విద్యార్థిని విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం ఎంతో ఉపయోగంగా ఉంటుందని అనేక అంశాలను 40 రోజులపాటు నేర్చుకుంటారని ఈ సందర్భంగా పిల్లలకు "ఒక్కసారి ఇటు రావా ఆకాశాన చందమామ" అంటూ పాటను నేర్పించారు తదనంతరం విద్యార్థులు ఆ పాటను పాడుతూ అభినయించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లలు ఎదుగుదలపై దృష్టి సారించాలి



### సిడిపిఓ పద్మ సునంద


శ్రీ రంగరాజపురం :స్వర్ణసాగరం: ఏప్రిల్ ( 29)

కౌమార దశ నుంచి యవ్వనం దశ వరకు పిల్లల ఎదుగుదలపై దృష్టి సారిస్తే వారు ఆరోగ్య పరంగా మెరగవటమే కాకుండా, వారి వారి అలవాట్లను విధానాన్ని గమనించి, అలవాట్లకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని సిడిపిఓ పద్మ సునంద తెలిపారు. మంగళవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఐ సి డి ఎస్ శాఖ పరిధిలోకి వచ్చే అనుబంధ శాఖలతో కలిసి, కౌమార దశ పిల్లలపై కిషోర్ వికాస శిక్షణలో భాగంగా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ యుక్త వయసు గల బాలబాలికల్లో వచ్చే మార్పుల గురించి గమనిస్తూ ,వారు ఎదుర్కొనే వివిధ సమస్యలను గుర్తించి, పరిష్కరించే విధంగా వివిధ శాఖల వారు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీమతి భారతి, ఐకెపి ఎపిఎం రోజా, మహిళా పోలీసులు ,ఏఎన్ఎంలు, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎం జె పి ఇంటర్మీడియట్ డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి..

### ఎం జె పి పాఠశాల జిల్లా కన్వీనర్ బియ్యని సుజాత

స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 29





మహబూబాబాద్ జిల్లా: రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో విద్యార్థుల పై చదువుల కోసం ఇంటర్మీడియట్ డిగ్రీ ప్రవేశ సీటు పొందేందుకు దరఖాస్తులను కోరడం జరుగుతుందని , మహబూబాబాద్ జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే(ఎం జె పి)పాఠశాల జిల్లా కన్వీనర్ బియ్యని సుజాత ఒక ప్రకటనలో కోరారు. ఇంటర్మీడియట్ డిగ్రీ ప్రవేశ అవకాశాలను వచ్చే నెల మే 12 వరకు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని దరఖాస్తులుఅందజేయాలని పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఇంటర్మీడియట్, డిగ్రీ అడ్మిషన్స్ కోసం దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని, ఇలాంటి మంచి అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఐదు ఇంటర్మీడియట్ కాలేజీలు ఒక డిగ్రీ కాలేజీ లలో వివిధ గ్రూపులలో అడ్మిషన్లు, ఇతర ఒకేషనల్ కోర్సులు అడ్మిషన్స్ అందుబాటులో ఉన్నాయని జిల్లా కన్వీనర్ బియ్యని సుజాత

తెలిపారు.ఎం జె పి లో చదివిన విద్యార్థులు కేవలం ప్రిన్సిపాల్ కి ఒక అర్జీ పెట్టుకుంటే సరిపోతుందని, ఇతర పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు mjptbcwreis.telangana.gov.in లో అప్లికేషన్ పెట్టుకోవాల్సి ఉంటుందని వారువివరించారు. ఈ అవకాశం మే 12 వరకు అవకాశం ఉందని, దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా కూడ దరఖాస్తు చేసుకోవచ్చని వారు పేర్కొన్నారు.

# అరుణజ్యోతి చికిత్సకు పేర్నాటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ఆర్థిక సాయం

### యర్రమతి వెంకటేశ్వర్లుకు రూ.25 వేల చెక్కు అందజేత

### పేర్నాటికి కృతజ్ఞతలు తెలిపిన వెంకటేశ్వర్లు



కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 29

కోట మండలం కోట దళితవాడకు చెందిన టైలర్ యర్రమతి వెంకటేశ్వర్లు కు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు పేర్నాటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి మంగళవారం 25 వేల రూపాయల చెక్కును తన ట్రస్ట్ సభ్యుల ద్వారా అందజేశారు.టైలర్ యర్రమతి వెంకటేశ్వర్లు కుమార్తె అరుణజ్యోతి ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న శ్యామ్ ప్రసాద్ రెడ్డి వెంటనే స్పందించి తన ట్రస్ట్ ద్వారా 25వేల రూపాయలు చెక్కును తన ట్రస్ట్ సభ్యుల ద్వారా అందజేసారు.అరుణజ్యోతి వైద్యానికి లక్షల రూపాయలు అవసరమని వైద్యులు చెప్పడంతో వైద్య చికిత్సకు లక్షలు వెచ్చించే స్తోమత వెంకటేశ్వర్లు కుటుంబానికి లేదని అరుణజ్యోతి వైద్యం కోసం దాతలు పెద్ద మనసుతో ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. ఈ నేపథ్యంలో పెద్ద మనసుతో పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని యర్రమతి వెంకటేశ్వర్లు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డికి ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన వధువు హేమ ను ఆశీర్వదించిన షేక్ సైదా వల్లపు దాసు కృష్ణ

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 29



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ ంలోని 19వ వార్డ్ శ్రీనగర్ కాలనీకి చెందిన రాయి రాల సుందరం కుమార్తె ప్రధానం వివాహ ఫంక్షన్ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గం మైనార్టీ ప్రెసిడెంట్ షైక్ సైదా మరియు గౌడ సొసైటీ ప్రెసిడెంట్ 19 వార్డ్ కాంటెస్టర్ కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ గౌడ్ లు పాల్గొని నూతన వధువు రాయిరాల హేమ కు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో రాయిరాల చౌరి రాయిరాల నారయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు

# కొత్తపట్నం గ్రామ అభివృద్ధికి వైసీపీ అడ్డు

### టీడీపీ కోట మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుమూరు మురళి

కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 29



కోట మండలం కొత్తపట్నం గ్రామంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్ సిటీ నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపడుతుందని,వైసిపి నాయకులు బోగస్ పట్టాలు సృష్టించి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని తెలుగుదేశం పార్టీ కోట మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుమూరు మురళి విమర్శించారు. కొత్తపట్నం గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుమూరు మురళి మాట్లాడుతూ 2018లో క్రిస్ సిటీ నిర్మాణం కొరకు అంకురార్పణ జరిగిందన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 2019-24లో క్రిస్ సిటీ నిర్మాణానికి ఎటువంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. 2024లో అధికారం చేపట్టిన వెంటనే అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రిస్ సిటీ పనులు వేగవంతం చేశారన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఈ పరిశ్రమను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారని,దీని కొరకు భూసేకరణను వేగవంతం చేశారన్నారు. రైతుల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములకు స్థానిక ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ముఖ్యమంత్రిని, కలెక్టర్ ను ఒప్పించి 8లక్షల రూపాయలు ఇచ్చే విధంగా ప్రతిపాదన సిద్ధం చేసి ఆ క్రమంలో అర్హులైన రైతులకు నష్ట పరిహారం చెల్లిస్తున్నారన్నారని, అయితే ఇటీవల వైసిపి నాయకులు క్రిస్ సిటీ వ్యవహారంపై బురద జల్లే కార్యక్రమాన్ని చేపట్టారన్నారని,వైసీపీ ప్రభుత్వంలో భూసేకరణ చేసిన ప్రభుత్వ భూమ ు లకు రెండు లక్షలు పరిహారం ఇచ్చేలా నాటి వైసీపీ నాయకులు ప్రతిపాదించా రన్నారు. అలాగే ఇక్కడున్న ప్రభుత్వ భూములను అధికారాన్ని దుర్వినియోగం చేసుకొని బోగస్ పట్టాలు సృష్టించి లబ్ధి పొందేందుకు విశ్వ ప్రయత్నాలు జరిగాయన్నారు. ఈ వ్యవహారంతో క్రిస్ సిటీ పనులు నిలిచిపోయాయని తద్వారా నిజమైన లబ్ధిదారులుకు అన్యాయం జరిగిందన్నారు.నేడు వైసిపి నాయకులు రైతులకు అన్యాయం జరుగుతుందని మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారని,వైసీపీ నాయకులు కొత్తపట్నంలోని యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేకుండా చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో చెన్నై బెంగళూరు కోస్టల్ కారిడార్ లో భాగంగా నిర్మితమవుతున్న క్రిస్ సిటీలో ఒక్కరికైనా ఉపాధి కల్పించ లేదన్నారు. యువతను తమ వైపు తిప్పుకొని వారి జీవితాలను నిర్వీర్యం చేయడమే వారి లక్ష్యం అన్నారు.తెలుగుదేశం పార్టీ వచ్చిన 10 నెలల్లోనే ఎమ్మెల్యే సునీల్ కుమార్ సహకారంతో యువతకు ఉపాధితో పాటు,కొత్తపట్నం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు.క్రిస్ సిటీలో ప్రభుత్వ భూములకు ఎనిమిది లక్షల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వడంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ కృషి అభినందనీయమన్నారు.ప్రతి రైతుకు నష్ట పరిహారం విషయంలో న్యాయం జరుగుతుందన్నారు.ప్రతిపక్ష వైసిపి నాయకులు ఎమ్మెల్యే పై అధికారుల పై బురద జల్లే కార్యక్రమాన్ని విరమించుకోవాలన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నిర్మించి తలచి పెట్టిన లెదర్ పార్కును పర్యావరణ దృష్ట్యా, ప్రజల ఆరోగ్యము జీవన విధానం దృష్ట్యా అధికారంలో ఉన్నా ప్రభుత్వంతో పోరాడి దాన్ని తిప్పి పంపడంలో ఎమ్మెల్యే చేసిన పోరాటం నేటికీ కొత్త పట్నం ప్రజలకు గుర్తు ఉందనన్నారు.ఎమ్మెల్యే సునీల్ తీర ప్రాంత అభివృద్ధికి,కొత్తపట్నం అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అభినందినియమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇన్నమాల అనూక్, గూడూరు నియోజకవర్గ టిఎన్టియుసి అధ్యక్షులు చెంగల్ రావు,కొత్తపట్నం పంచాయతీ నీటి సంఘం అధ్యక్షుడు శివకుమార్, కొత్తపట్నం పంచాయతీ బీసీ నాయకులు చెన్నపట్నం శీనయ్య,సురేష్,మురళి, జనసేన పార్టీ నాయకులు కావాలి అనుక్,కొత్తపట్నం టిడిపి నాయకులు, కార్యకర్తలు,జనసేన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవులు ప్రకటించాలని కోరుతూ ,మహిళా మంత్రిని కలవడం కోసం వెళ్లనున్న అంగన్వాడి కార్యకర్తలను అరెస్టు చేయడం సరికాదు.

### సిఐటియు డోర్నకల్ మండల ప్రధాన కార్యదర్శి దాసరి. మల్లేశం.

స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 29

అంగన్వాడీ టీచర్లకు కూడా వేసవి సెలవులు ప్రకటించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మాధవి డిమాండ్ చేశారు. కర్ణాటక ఒరిస్సా రాష్ట్రాల్లో ఇప్పటికే అంగన్వాడీ టీచర్స్ కు సెలవులు ప్రకటించారని తెలంగాణలో కూడా మే నెల మొత్తం అంగన్వాడి టీచర్లకు సెలవులు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్ ఎండా కాలం మే నెలలో సెలవులు ప్రకటించాలని మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు విన్నవించుకోవడానికి వెళ్తున్న అంగన్వాడి మహిళలను మహిళ మంత్రి అయ్యుండి, వారిని (అంగన్వాడి టీచర్లను) అరెస్టు చేయించడం సమంజసం కాదని సిఐటియూ మండల కార్యదర్శి దాసరి. మల్లేశం విమర్శించారు. అలాగే డోర్నకల్ లో కూడా అంగన్వాడీ టీచర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారనీ, వీరిలో అంగన్వాడీ టీచర్లు గోర్బి, వై.వాణీ , జరుపూల. విజయ , దరావతు. లలిత, కే. సంధ్య ,అవుదుర్తి . భద్రకాళి, ఎన్ శ్రీదేవి , తదితరులు ఉన్నారు.మహిళా మంత్రిగా ఉన్న సీతక్క మహిళలని కూడా చూడకుండా తెల్లవారుజామున పోలీసులను ఇండ్లకు పంపించి, అంగన్వాడీ టీచర్లను అరెస్టు చేయడం సరి అయినది కాదని సిఐటియు డోర్నకల్ మండల కార్యదర్శి దాసరి మల్లేశం విమర్శించారు.కాగా మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని అయినా మే నెలలో అంగన్వాడీ టీచర్లకు సెలవులు తక్షణం ప్రకటించాలని సిఐటియు డోర్నకల్ మండల కార్యదర్శి దాసరి. మల్లేశం డిమాండ్ చేశారు.




# శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకములు

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 29



హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము,108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము,పానకం,వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర,వడమాల,ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమములను మంగళవారం భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య,తిపిరిశెట్టి హరీష్ కుమార్.వేముల నరసింహారావు.కోలా కృష్ణ ప్రసాద్ పెనుబేల్లి హనుమంతరావు,మేరిగా కవిత,మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు,మరియు యరగాని గురవయ్య. పవన్ కుమార్, ప్రదీప్, సురేష్,చంద్రయ్య,మరియు అనసూర్యమ్మ,లక్ష్మీ,పద్మ,కవితా,మరియు ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# కిషోరీ వికాసం సమ్మర్ క్యాంప్ అవగాహన కార్యక్రమం

స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఏప్రిల్ 29:-



చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ బైరెడ్డిపల్లి మండలం నందు మండల స్థాయిలో సిడిపిఓ అరుణశ్రీ ఆధ్వర్యంలో కిషోరీ వికాసం సమ్మర్ క్యాంప్ కార్యక్రమం గురించి అవగాహన కల్పించడం అయింది. ఈ కార్యక్రమానికి తీర్థం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి , బైరెడ్డిపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ గారు, ఏపీఎం లలిత గారు, హెల్త్ ఎడ్యుకేటర్స్, ఐసిడిఎస్ అండ్ హెల్త్ సూపర్వైజర్స్ కలిసి మండలంలోని మహిళా పోలీసులకు ఏఎన్ఎం వారికి అలాగే అంగన్వాడీ టీచర్స్ కు 11 నుండి 18 సంవత్సరాలు ఎత్తు వయసులో ఉన్నటువంటి బాల బాలికలకు విద్య, ఆరోగ్యం వ్యక్తిగత పరిశుభ్రత, బాల్య వివాహాల నిషేధం ,సోషల్ మీడియా వాడటం వలన కలిగే అనర్థాలు గురించి చైతన్య పరచడానికి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమం మే 2 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు గ్రామ మరియు పంచాయతీ స్థాయిలో ఐసిడిఎస్ , ఆరోగ్య విద్య , వివో ఎస్, కలిసి మహిళా పోలీసు వారి సమక్షం లో నిర్వహించబడుతుంది అని తెలియజేయడం జరిగింది

# శ్రీ కామాక్షితాయి బ్రహ్మోత్సవ కమిటి చైర్మన్ గా నియమితులైన శ్రీ తిరుమూరు అశోక్ రెడ్డి...



### తెలుగుదేశం పార్టీకి పోతిరెడ్డి పాలెం లో చేసిన సేవలకు గుర్తింపుగా పదవి...

### కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ధన్యవాదాలు...

### పోతిరెడ్డి పాలెం ఎంపీటీసీ సభ్యులు యద్దలపూడి నాగరాజు...

కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 29:

పోతిరెడ్డి పాలెం దత్తత తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరు అశోక్ రెడ్డి గ ఆధ్వర్యంలో శ్రీ కామక్షి అమ్మవారి బ్రహ్మోత్సవాలు విజయంతం కావాలని ఎంపీటీసీ సభ్యులు యద్దలపూడి నాగరాజు తెలియజేశారు. తిరుమూరు అశోక్ రెడ్డి కి శ్రీ మల్లికార్జున స్వామి శ్రీ కామాక్షి తాయి అమ్మవారి బ్రహ్మోత్సవాల కమిటీ అధ్యక్షులుగా నియమించడం శుభ పరిణామం అని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన మా ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయనతో పాటు నియమితులైన కమిటీ మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

**- మే 17 నుంచి 27 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలు**

బుచ్చిరెడ్డిపాళెం మండలం జొన్నవాడ క్షేత్రంలోని శ్రీ కామాక్షితాయి అమ్మవారి ఆలయానికి నూతన సేవా కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రానున్న అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు సేవా కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లగా.. ఈ మేరకు కమిటీని ఏర్పాటు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. శ్రీ కామాక్షితాయి అమ్మవారి సేవా కమిటీలో తిరువూరు అశోక్ రెడ్డి, కనపర్తి నాగేంద్ర, నక్కల శివకృష్ణ తిరువాయిపతి నందకుమార్, ముంగర సుధాకర్, శశి శేఖర్ శర్మ (అర్చక), పాలూరు చాముండేశ్వరి, కొల్లపూడి శారద, పెన్నత్తూరు సుమలత, గంద్రకోట రమాదేవి, జొన్నలగడ్డ వరలక్ష్మి, ఇమ్మడిశెట్టి సౌజన్య లక్ష్మి గార్లు ఎన్నికయ్యారు. వీరు మే 17 నుంచి 27 వరకు జరగనున్న అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో సేవలు అందించనున్నారు. ఈ సందర్భంగా సేవా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ప్రశాంతమ్మకు, దేవాదాయ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే ఈ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ప్రత్యేకంగా భేటీ కానున్నారు.

# తెలుగుజాతి ప్రతీక ఆత్మగౌరవం అమరావతి

**చరిత్రలో నిలిచేలా ప్రధానికి స్వాగతం**

**రాజధాని కోసం ఇంటికొకరు కదలిరండి**

**ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిలదీశారు**

**మీ పోరాటం ఐక్యత వృధా కాలేదు**

**రాష్ట్ర పునర్నిర్మాణానికి సీఎం అడుగులు**

**తాడికొండ సభలో ఎమ్మెల్యే ఏలూరి**








**పర్చూరు స్వర్ణ సాగరం, ఏప్రిల్ 29:**

అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవం ఆత్మగౌరవ ప్రతీకాని అమరావతి కోసం మీరు చేసిన త్యాగం వృధా కాలేదని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ప్రధాని మోదీ పర్యటన విజయవంతం కోసం అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవం సందర్భంగా తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి నియోజకవర్గ పరిశీలకులుగా ఎమ్మెల్యే ఏలూరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధాని పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవానికి విచ్చేయుచున్న ప్రధాని నరేంద్ర మోడీకి అఖండ స్వాగతం పలికాలని పిలుపునిచ్చారు. ఈ మహా యజ్ఞానికి ఇంటికి ఒకరు చొప్పున కదిలి వచ్చి ప్రధానికి జేజేలు పలకాలన్నారు. రాక్షస పాలనలో రాజధాని కోసం మీరు పోరాడిన తీరు అమోఘం అన్నారు. మొక్కవోని దీక్షతో ఐక్యంగా రాజధాని అమరావతి కోసం అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యద్భుత ఆలోచనలు ప్రతిభ ముందు చూపుతో మళ్లీ రాజధాని పునర్మాణానికి పూనుకున్నారని పేర్కొన్నారు. భావితరాల బంగారు భవిష్యత్తు కోసం చంద్రన్న చేస్తున్న యజ్ఞానికి అందరూ కలిసి రావాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి మళ్లీ దొంగలు ముష్కరులు సైకోలు ప్రయత్నిస్తున్నారని వారికి బుద్ధి చెప్పే విధంగా ప్రధానమంత్రి మోదీ కి స్వాగతం పలకాలన్నారు. గత ఐదేళ్లలో జగన్ అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఆపివేసి రాష్ట్ర అభివృద్ధి అడ్డుకున్నాడని ధ్వజమెత్తారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషి కి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం తో రాష్ట్ర అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీకి పలికే స్వాగతం దేశ చరిత్రలో నిలిచేలా ఉండాలన్నారు. ప్రపంచం మొత్తం అమరావతి వైపు చూసేలా చంద్రన్న అమరావతిని రూపుదిద్దనున్నారని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు.

# ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోండి



**- అవినీతి మరక అంటించాలని చూస్తే ఊరుకోం..**

**- టీడీపీనేత ఎస్.ఎం.రఫీ**

**మదనపల్లె, ఏప్రిల్ 29**

మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలంటూ టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.రఫీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ మదనపల్లె మండలం బసినికొండ పంచాయతీ సర్వేనంబర్–682బీలో భూఆక్రమణ జరిగినట్లు ఓ పత్రికలో కథనం ప్రచురితమైందన్నారు. అయితే 2015లో తెలుగుదేశం ప్రభుత్వం ఇదే సర్వేనంబర్ లో పి.స్వాతి, ఎస్.అస్మా సుల్తానా, ఎం.శ్రావణి, సి.రమాదేవి, బి.త్రివేణి, పి.మల్లీశ్వరీ, ఆర్.నాగమ్మ, పి.రెడ్డెమ్మ, సి.శంకరమ్మ, ఎస్.సిద్ధిక్ లకు ఇళ్లపట్టాలను మంజూరు చేసిందన్నారు. అయితే ఆర్థిక ఇబ్బందులతో కొందరు పునాదులు నిర్మించగా, మరికొందరు ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పునాదులను ధ్వంసం చేసిందన్నారు. ఈనేపథ్యంలో 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో లబ్ధిదారులు ఎమ్మెల్యే షాజహాన్ బాషాను కలసి పట్టాల విషయమై చర్చించారన్నారు. దాంతో ఆయన లబ్ధిదారులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో తిరిగి నిర్మాణ పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ విషయం తెలియని ఓ పత్రిక అసత్య కథనాలు రాయడం బాధాకరమన్నారు. కుంట రూ.10లక్షలు విలువ చేసే డీకేటీ భూమి రూ.కోట్లు పలుకుతోందని తప్పుడు రాతలు రాయడం సరికాదన్నారు. ఇందులో ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు, తనకూ ప్రమేయం ఉన్నట్లు కథనం రాయడం విమర్శలకు దారితీస్తోందన్నారు. భూకబ్జాలు వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని, కూటమి నేతలకు ఎలాంటి ఉద్దేశ్యం లేదన్నారు. ముఖ్యంగా పిచ్చిరాతలు రాసిన పత్రికపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తామన్నారు. మరోసారి ఇలాంటి రాతలు రాసి మనోభావాలను దెబ్బతీస్తే చూస్తూ ఊరుకోమంటూ రఫీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు షాబీర్, సమీల్, గౌస్, భారతమ్మ, శ్వేత, మంజు, కమలమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి పై అవగాహన సదస్సులలో పాల్గొన్న కలెక్టర్





**బాన్సువాడ ఏప్రిల్ 29**

ఈ నెల 14 ఏప్రిల్ 2025 నుండి మీ సేవా కేంద్రంలో భూ సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే భూ భారతి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా సోమవారం నిజాంసాగర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో, మహమ్మద్నగర్ రైతువేదికలో, బాన్సువాడ రెడ్డి సంఘంలో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చుని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి%ష్ట్ర%లో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చుని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. హక్కుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి లైసెన్సు గల సర్వేయర్ తో భూమి సర్వే చేయించుకొని మ్యాప్ తయారు చేయించుకున్నట్లయితే మండల సర్వేయర్ సరి చూసిన తర్వాత తహసీల్దార్ పాసుపుస్తమలో సర్వే మ్యాప్ ను ఉంచడం జరుగుతుందన్నారు. ఏ మైన భూ సమస్య ఉంటే సదరు పార్టీలకు నోటీసులు జారీ చేయాలని ఎవిడెన్స్ రికార్డు చేయాలనీ స్పీకింగ్ ఆర్డర్స్ స్పష్టమైన రీమార్కులతో నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం మీ సేవలో దరఖాస్తు పెడితే భూ భారతి చట్ట ప్రకారం విచారణ చేపట్టి నిర్ణీత సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలపై విచారణ చేసి స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు. ప్రజలందరూ భూ భారతి పై అవగాహన కల్పించుకోవాలని అన్నారు.

నిజాం సాగర్ లో జరిగిన రైతు సదస్సులో జుక్కల్ నియోజకవర్గ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ, గడిచిన కాలంలో భూమి కోసం పోరాటాలు జరిగాయని వివరించారు. భూముల వివరాలు కాగితాలపై ఒక లెక్క, ఫిజికల్ గా మరో లెక్క ఉండేవన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. జియో ట్యాగింగ్ చేసి భూదార్ కార్డ్ జారీచేయడం జరుగుతుందని తెలిపారు. సాధాబైనామా దరఖాస్తులను పరిశీలించి విచారణా చేసి న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణీ వలన రైతుల ప్రాణాలు పోయాయని తెలిపారు. ఎవరి భూమి వారికే చెందడానికి భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వివరించారు. కొత్త చట్టాన్ని ప్రతీ ఒక్కరు అవగాహన కల్పించుకోవాలని, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జుక్కల్ నియోజక వర్గంలో దళారుల ప్రమేయం ఉండకూడదని, అలా చేసిన పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో అవకతవకలు జరగకూడదని పేర్కొన్నారు.

ఆయా అవగాహన సదస్సులలో పలువురు రైతులు ప్రసంగించారు.అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు భూ భారతి పై రూపొందించిన వీడియో ప్రదర్శించారు.ఈ సదస్సులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్బాన్సువాడ మున్సిపల్ కమీషనర్ శ్రీహరి రాజు ఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# 10లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఘన సత్కారం





**ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఆర్డీఓ భానుప్రకాష్ ఆధ్వర్యంలో సత్కార్యం**

**అంజూరు స్కూల్ టాపర్ దివ్య కు ఎంఎల్ఏ ఆదిమూలం ప్రత్యేక సత్కార్యం**

**కెవిబిపురం ఏప్రిల్ 29**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఈ ఏడాది పదవ తరగతి లో మండల టాపర్ (మొదటి, ద్వితీయ, తృతీయ) గా నిలిచి ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ప్రోత్సాహిద్దామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు.మంగళవారం పిచ్చాటూరు ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరం లో పిచ్చాటూరు, నాగలాపురం, నారాయణవనం, కేవీబి పురం మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల సత్కార కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, శ్రీకాళ హస్తి డివిజన్ ఆర్డీఓ భానుప్రకాష్ పాల్గొని ప్రసంగించారు.మొదటగా ఆర్డీఓ మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి చక్కగా చదివి అత్యుత్తమ మార్కులతో మండల టాపర్ గా నిలిచిన విద్యార్థులకు హ్యాట్సాఫ్ తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ గౌరవ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించాలని, ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలన్న తపనతో ఉన్నారన్నారు.విద్యార్థి విద్యార్థినులు అందరు భవిష్యత్తులో డాక్టర్ లు, కలెక్టర్ లు, ఇంజనీర్ లు, ఐపీఎస్ వంటి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాలల్లో బి. ఈడి, ఎం.ఈడి వంటి ఉన్నత చదువులు చదివిన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు.ప్రభుత్వ టీచర్ లు అందురు కష్టపడి, భాధ్యతయుతంగా పనిచేసి, పేద విద్యార్థులకు చక్కగా చదువు నేర్పి వారి ఉన్నతికి సహకరించాలని కోరారు.విద్యార్థులు ఉపాధ్యాయుల మేధస్సును వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే అభిలాషించారుఅనంతరం నాలుగు మండలాల్లో అత్యుత్తమ మార్కులు(మొదటి, ద్వితీయ, తృతీయ) సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఆర్డీఓ భాను ప్రకాష్ తో కలిసి మెడల్ లు, ప్రశంసా పత్రాలు అందించి, శాలువా తో ఘనంగా సత్కరించారు. కేవీబీ పురం మండలం అంజూర్ జడ్పీ హైస్కూల్ టాపర్ బల్లెం దివ్య 559 మార్కులు సాధించడంతో ఎమ్మెల్యే ఆదిమూలం ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు దివ్య తల్లిదండ్రులు సురేష్ వెంకటమ్మ లను అభినందించారుఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, తల్లిదండ్రులకు, పుత్తూరు డీ.వై. ఈ. ఓ ప్రభాకర్ రాజు, తహశీల్దారు టీవీ సుబ్రమణ్యం, ఎంపీడీఓ మహమ్మద్ రఫీ, ఎంఈఓ హేమామాలిని, బాబయ్య, యుగంధర్ రాజు, ఏఎంసీ చైర్మన్ డి. ఇలంగోవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ విజ్ఞాన యాత్ర

**విజయవాడ, 29 ఏప్రిల్ 2025**

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ విజ్ఞాన యాత్రలో భాగంగా ఈ రోజు త్రివేంద్రం మున్సిపల్ కార్పొరేషన్ ని సందర్శించడం జరిగింది త్రివేంద్రం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కార్యక్రమాలు ఏ విధంగా చేస్తున్నారనేది



అధికారులు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లకి వివరించడం జరిగింది అలాగే విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కూడా త్రివేంద్రం డిప్యూటీ మేయర్ కి అలాగే అధికారులకు వివరించడం జరిగింది తదనంతరం త్రివేంద్రం డిప్యూటీ మేయర్ కి జ్ఞాపికను అందచేయడం జరిగింది ఈ కార్యక్రమాల్లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ , వైయస్సార్సీపి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ , బిజెపి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో ఫ్లోర్ లీడర్ శ్రీ బుల్లా విజయ్ కుమార్ , టిడిపి సీనియర్ నాయకులు ముమ్మనేని ప్రసాద్ ముసునూరి సుబ్బారావు , చెన్నూపాటి ఉషారాణి మాజీ కాపు కార్పొరేషన్ చైర్మన్ స్థానిక కార్పొరేటర్ అడపా శేషు,జనసేన పార్టీ కార్పొరేటర్ మరుపిల్ల రాజేష్ తదితర టిడిపి జనసేన బిజెపి వైఎస్సార్సీపీ కార్పొరేటర్లు విజయవాడ నుండి వచ్చినటువంటి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు

# బిజినెస్

## భద్రత కోసం రూ.70 కోట్లు! సుందర్ పిచాయ్ జీతం ఎంతంటే?



ప్రపంచంలోని దిగ్గజ కంపెనీల సీఈఓల గురించి తెలుసుకునే చాలామంది.. మొదట సెర్చ్ చేసే విషయం జీతమే. ఎందుకంటే వారి వేతనాలు కోట్ల రూపాయల్లో ఉంటాయి. ఇప్పుడు తాజాగా 2024లో సుందర్ పిచాయ్ జీతానికి సంబంధించిన విషయాలు వెల్లడయ్యాయి. దీని గురించి మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. ఆల్ఫాబెట్ 2025 ప్రాక్సీ స్టేట్‌మెంట్ ప్రకారం, సుందర్ పిచాయ్ వేతనం 2024లో 10.73 మిలియన్ డాలర్లు (రూ. 91.4 కోట్లు). ఇందులో ఎక్కువ భాగం స్టాక్ అవార్డ్స్, ఇతర పరిహారాల రూపంలో అందింది. కాగా ఈయన బేసిక్ శాలరీ 2 మిలియన్ డాలర్లు (రూ. 17.04 కోట్లు). సాధారణ ఉద్యోగి జీతంతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. 2023లో పిచాయ్ వేతనం 8.8 మిలియన్ డాలర్లు మాత్రమే. జీతం విషయం పక్కన పెడితే.. సుందర్ పిచాయ్ భద్రత కోసం ఆల్ఫాబెట్ కంపెనీ ఏకంగా 8.27 మిలియన్ డాలర్లను (రూ. 70.45 కోట్లు) ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. అంతకు ముందు ఏడాది సంస్థ భద్రత కోసం చేసిన ఖర్చు 6.78 మిలియన్ డాలర్లు. అంటే సెక్యూరిటీ కోసం.. కంపెనీ అంతకు ముందు సంవత్సరం కంటే 22 శాతం ఎక్కువ ఖర్చు చేసింది. కంపెనీ అందించే భద్రతా ప్యాకేజీలో.. ఇంటి నిఘా, ప్రయాణ రక్షణ, వ్యక్తిగత డ్రైవర్లు వంటివన్నీ ఉంటాయి. అయితే దీనిని సంస్థ సుందర్ పిచాయ్ వ్యక్తిగత ప్రయోజనంగా కాకుండా.. ఉద్యోగ భద్రతలో భాగంగానే భావిస్తుంది. నిజానికి, సీఈఓ సుందర్ పిచాయ్ జీతం సగటు ఉద్యోగి జీతం కంటే దాదాపు 32 రెట్లు ఎక్కువ.

## ఇన్ఫోసిస్ కీలక నిర్ణయం మరో 195 మంది ట్రైనీలు




2025లోనూ లేఆఫ్స్ పర్వం కొనసాగుతూనే ఉంది. టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ వరుస తొలగింపులు చేపడుతూనే ఉంది. తాజాగా మరో 195 మంది ఉద్యోగులను తొలగించింది. ఈ ఏడాదిలోనే ట్రైనీలను తొలగించడం వరుసగా నాలుగోసారి కావడం గమనార్హం. ఇంటర్నల్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్‌లో విఫలమైన కారణంగా 195 మందిని తొలగించినట్లు తెలుస్తోంది. వీరందరికీ కంపెనీ ఈ మెయిల్స్ ద్వారా సమాచారం అందించినట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. 2025 ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు సంస్థ సుమారు 800 మంది ట్రైనీలను తొలగించింది. భారతదేశంలో రెండవ అతిపెద్ద ఐటీ సేవల సంస్థ ఏప్రిల్ 18న దాదాపు 240 మందిని తొలగించగా, అంతకు ముందు ఫిబ్రవరిలో 300 మందికి పైగా ట్రైనీలను, మార్చిలో 30 నుంచి 35 మందిని తొలగించింది. తొలగించిన ట్రైనీలకు ఒక నెల ఎక్స్‌గ్రేషియాతో పాటు రిలీవింగ్ లెటర్‌ను కూడా సంస్థ అందిస్తోంది. ఇన్ఫోసిస్ కంపెనీ తొలంగించిన ట్రైనీలందరినీ.. 2022లో నియమించుకుంది.

## ఇంటర్నెట్, వైఫై లేకుండానే లైవ్‌టీవీ.. ఫోన్స్ తెచ్చేందుకు హెచ్ఎండీ, లావా రెడీ

మొబైల్‌లో టీవీ చూడాలంటే మొబైల్ డేటా అయినా ఉండాలి.. లేదంటే వైఫై కనెక్షన్ అయినా ఉండాలి. ఈ రెండూ లేకుండానే మొబైల్‌లో టీవీ ప్రసారాలు చూడగలిగితే? అవును మీరు విన్నది నిజమే! ఈ తరహా మొబైల్స్‌ను తీసుకొచ్చేందుకు రెండు మొబైల్ తయారీ కంపెనీలు సిద్ధమవుతున్నాయి. గతంలో నోకియా పేరుతో ఫోన్లు తయారుచేసే హెచ్ఎండీ సంస్థ.. ఫ్రీస్ట్రీమ్ టెక్నాలజీస్, ఇతరులతో కలిసి డీ2ఎం ఫోన్లు మార్కెట్లో విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. లావా ఇంటర్నేషనల్ సైతం డీ2ఎం ఫీచర్ ఫోన్‌ను లాంచ్ చేయనున్నట్లు ప్రకటించింది. వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ 2025 ఈవెంట్ వేళ ఈ రెండు కంపెనీల నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. డీ2ఎం సేవలను అందించడానికి హెచ్ఎండీ సంస్థ ఫ్రీస్ట్రీమ్ టెక్నాలజీస్, తేజస్ నెట్‌వర్క్స్, సింక్లెయిర్‌తో కలిసి మొబైల్ ఫోన్‌ను రూపొందించింది. దీన్ని వేవ్స్ 2025 ఈవెంట్‌లో ప్రదర్శించనుంది. మే 1 నుంచి నాలుగు రోజుల పాటు ముంబయిలోని జియో వరల్డ్ సెంటర్ వేదికగా ఈ ఈవెంట్ జరగనుంది. లావా కూడా ఇన్‌హౌస్ ఆర్అండ్‌డీ టీమ్‌తో పాటు తేజస్ నెట్‌వర్క్స్‌తో కలిపి ఫీచర్ ఫోన్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపింది. మీడియాటెక్ ఎంటీ6261 ప్రాసెసర్, శాంఖ్య రూపొందించిన ఎస్ఎల్3000 చిప్‌తో ఈ మొబైల్ పనిచేస్తుంది. టీవీ ప్రసారాల కోసం యూహెచ్ఎఫ్ యాంటెన్నా ఉంటుంది. 2.8 అంగుళాల క్యూవీజీఏ డిస్‌ప్లే, 2,200 ఎంఏహెచ్ బ్యాటరీ ఈ ఫీచర్‌లో అమర్చారు.



### ఏమిటీ టెక్నాలజీ?

మొబైల్ ఫోన్లలో ఎఫ్ఎం రేడియో ప్రసారాల తరహాలో టీవీ కార్యక్రమాలు అందించడమే డైరెక్ట్-టు-మొబైల్ (డీ2ఎం) పరిజ్ఞానం. దీన్ని పూర్తిగా దేశీయంగా రూపొందించారు. దీనికి వైఫై, ఇంటర్నెట్ వంటివి ఏవీ అవసరం లేదు. ఇప్పటికే పలు నగరాల్లో దీనికి సంబంధించిన ప్రయోగాలు నిర్వహిస్తున్నారు. త్వరలో పెద్ద సంఖ్యలో ట్రయల్స్ ప్రారంభం కానున్నాయి. మొబైల్ టీవీ ప్రసారాలతో పాటు అత్యవసర హెచ్చరికలకూ డీ2ఎం పరిజ్ఞానాన్ని వాడుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## భారీ ధర పలుకుతున్న బంగారం! అక్షయ తృతీయ రోజున భారీ కొనుగోళ్లు జరిగేనా?

భారతీయులకు బంగారం ఎంటే ఎంతో మక్కువ. వివాహాలు, ఇతర శుభాకార్యాల సమయంలో పెద్ద ఎత్తున బంగారం కొనుగోలు చేస్తుంటారు. ముఖ్యంగా అక్షయ తృతీయ రోజున పెద్ద ఎత్తున పసిడిని కొనుగోలు చేస్తుంటారు. అక్షయ తృతీయ రోజున బంగారం కొనుగోలు సెంటిమెంట్‌గా మారింది. ప్రస్తుతం, బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరాయి. గత కొద్దిరోజులుగా ధరలు గణనీయంగా తగ్గుతూ వచ్చాయి. వ్యాపారులు లాభాల స్వీకరణకు దిగడం, డాలర్‌కు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో బంగారం ధరల్లో హెచ్చుతగ్గులున్నాయి. అయినప్పటికీ అక్షయ తృతీయ రోజున భారతీయులు పెద్ద సంఖ్యలో బంగారం కొంటారని బులియన్ మార్కెట్ వ్యాపారులు అంచనా వేస్తున్నారు. కొనుగోలుదారులు అవసరానికి అనుగుణంగా ఆభరణాలు కొనుగోలు చేస్తున్నారని.. తేలికపాటి ఆభరణాల నుంచి గోల్డ్ ఈటీఎఫ్స్, డిజిటల్ గోల్డ్, బార్‌లతో సహా కాయిన్స్ వరకు వివిధ రకాలుగా బంగారాన్ని కొనుగోలు చేసేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ఈ నెల 30న అక్షయ తృతీయ రోజున ధరలను పరిశీలిచి బంగారం కొనాలా? వద్దా? అనే నిర్ణయం తీసుకోవచ్చని ఆభరణాల వ్యాపారులు పేర్కొంటున్నారు. పీఎన్‌జీ జ్యువెల్లర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ గాడ్గిల్ మాట్లాడుతూ.. బంగారం ధరలు రికార్డు స్థాయిలో ఉన్నప్పటికీ.. వినియోగదారుల సెంటిమెంట్ బలంగానే ఉందని పేర్కొన్నారు. అక్షయ తృతీయ రోజున బంగారం అమ్మకాలు పెరుగుతాయని తాము ఆశిస్తున్నామని తెలిపారు. అయితే, అధిక ధరలు గత సంవత్సరంతో పోలిస్తే వాల్యూమ్ వృద్ధిని తగ్గించవచ్చని.. విలువ పెరుగుదల కారణంగా ఇది భర్తీ చేయబడుతుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అమ్మకాలపై ఎలాంటి ఒత్తిడిని కనిపించడం లేదని, దాంతో పాటు ముఖ్యంగా ప్రపంచ అనిశ్చితి దృష్ట్యా బంగారాన్ని సురక్షితమైన, నమ్మదగిన పెట్టుబడిగా చూస్తున్నారన్నారు. ఈ పండగ సీజన్‌లో బలమైన అమ్మకాలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం నాణేలు, బార్ బుకింగ్ చాలాకాలం కిందట జరిగిందని ఇండియన్ బులియన్ అండ్ జ్యువెలరీ అసోసియేషన్ జాతీయ ప్రతినిధి కుమార్ జైన్ చెప్పారు. కానీ, గత సంవత్సరం కంటే చాలా తక్కువ. అయినప్పటికీ, అక్షయ తృతీయ నాడు అమ్మకాలు ఉండవచ్చని ఆశిస్తున్నారు. జవేరి బజార్‌లోని బీడీ బ్యాంగిల్స్ శ్రేయాస్ కొఠారి మాట్లాడుతూ.. ఈ సందర్భంగా వినియోగదారులు షాపింగ్ చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.



## శతకాలతో రెచ్చిపోతున్న చిచ్చరపిడుగులు.. నలుగురిలో కామన్‌పాయింట్ అదే!

'బ్రహ్మయ్యకు అర్థం కాని తలరాతలు కుర్రాళ్లు.. బ్రహ్మాండం బద్ధలు కొట్టే అణుబాంబులు కుర్రాళ్లు' అని అన్నాడో సినీకవి. అతడు చెప్పినట్టే ఈకాలం కుర్రాళ్లు ఏరంగంలోనే ఇరగదీస్తు న్నారు. ముఖ్యంగా క్రికెట్ విషయానికొస్తే ఐపీఎల్‌లో విధ్వం సక ఇన్నింగ్స్‌లతో వీరంగం సృష్టిస్తున్నారు. వరల్డ్ క్లాస్ బౌల ర్లకు చుక్కలు చూపిస్తూ.. సిక్సర్లు, ఫోర్లతో మెరుపు శతకాలు బాదేస్తున్నారు. సోమవారం జైపూర్‌లో వైభవ్ సూర్యవంశీ సునామీలా విరుచుకపడి రికార్డు సెంచరీ కొట్టేశాడు. కేవలం 35 బంతుల్లోనే ఈ చిచ్చరపిడుగు వందతో గర్జించాడు. దాంతో, ఐపీఎల్ చరిత్రలోనే రెండో వేగవంతమైన శతకం నమోదు చేశాడు. 18వ ఎడిషన్‌లో మూడంకెల స్కోర్ సాధించిన నాలుగో క్రికెటర్‌గా నిలిచాడీ కుర్రాడు. ఈసారి ఐపీఎల్‌లో విశేషం ఏంటంటే.. నలుగురు శతక వీరులు భారత్‌కు చెందినవాళ్లే. వీళ్లలో కామన్ పాయింట్ ఏంటంటే.. వీళ్లందరి వయసు 27 ఏళ్ల లోపే. పైగా ఈ యంగ్‌స్టర్స్ 220 ప్లస్ స్ట్రయిక్ రేటుతో సెంచరీ కొట్టారు. వయసురీత్యా వీళ్లలో 14 ఏళ్ల వైభవ్ అందరికంటే చిన్నవాడు. అభిషేక్ శర్మ ప్రియాన్ష్ ఆర్యలకు 24 ఏళ్లు మాత్రమే. ఇషాన్ కిషన్‌కు 26 ఏళ్లు.

### విధ్వంసక బ్యాటింగ్‌తో

ఐపీఎల్ 18వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడు ఇషాన్ కిషన్ తొలి సెంచరీతో చెలరేగాడు. రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో ఈ యువకెరటం రఫ్ఫాడించాడు. తన విధ్వంసక బ్యాటింగ్‌తో ఐపీఎల్‌లో కెరీయర్లో మొదటిసారి మూడంకెల స్కోర్ సాధించాడు. 225.53 స్ట్రయిక్ రేటుతో ఆడిన ఇషాన్ 42 బంతుల్లో 103 రన్స్ చేశాడు. ఈ లెఫ్ట్ హ్యాండర్ ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 6 సిక్సర్లు ఉన్నాయి. ఈ సీజన్‌లో రెండో సెంచరీ వీరుడు ప్రియాన్ష్ ఆర్య. ఈ పంజాబ్ కింగ్స్ ఓపెనర్ మెరుపు బ్యాటింగ్‌తో వంద బాదేశాడు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లను ఉతికారేసిన ప్రియాన్ష్.. 245.23 స్ట్రయిక్ రేటుతో ఆడి 7 ఫోర్లు, 9 సిక్సర్లతో శతకం పూర్తి చేసుకున్నాడు.



### అభిషేక్ అలజడి

ఐపీఎల్‌లో విధ్వంసక ఓపెనర్‌గా పేరొందిన అభిషేక్ శర్మ 18వ ఎడిషన్‌లో తన సెంచరీ కలను సాకారం చేసుకున్నాడు. ఉప్పల్ స్టేడియంలో అలజడి సృష్టించిన అతడు మెరుపు శతకం బాదాడు. పంజాబ్ కింగ్స్ నిర్దేశించిన 245 పరుగుల ఛేదనలో రెచ్చిపోయిన అభిషేక్.. 141 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. ఈ లెఫ్ట్ హ్యాండర్ ధాటికి పంజాబ్ బౌలర్లు 14 ఫోర్లు, 10 సిక్సర్లు సమర్పించుకున్నారు. 256.36 స్ట్రయిక్ రేటుతో చెలరేగిన అభిషేక్ .. ఐపీఎల్ చరిత్రలో రెండో అత్యధిక స్కోర్ నమోదు చేశాడు.

### సిక్సర్ల జడివాన

జైపూర్‌లో గుజరాత్ టైటాన్స్ బౌలర్లను చితక్కొట్టిన వైభవ్ సూర్యవంశీ సెంచరీతో విజృంభించాడు. 14 ఏళ్లకే ఐపీఎల్‌లో శతకం బాదిన క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. సిక్సర్లు, ఫోర్లతో రెచ్చిపోయిన వైభవ్.. 17 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. ఆ తర్వాత కూడా అదే జోరు చూపిస్తూ గుజరాత్ పేసర్లు ఇషాంత్, కరీమ్ జన్నత్ బౌలింగ్‌లో సిక్సర్ల వర్షం కురిపించాడు. మరో 18 బంతుల్లోనే అంటే.. 35 బంతుల్లోనే వందకు చేరువయ్యాడీ చిచ్చరపిడుగు. రషీద్ ఖాన్ బౌలింగ్‌లో ఫైన్ లెగ్ దిశగా సిక్సర్ సాధించి సెంచరీ అభివాదం చేశాడు. తద్వారా ఈ మెగా లీగ్‌లో రెండో వేగవంతమైన సెంచరీ రికార్డు సొంతం చేసుకున్నాడీ లెఫ్ట్ హ్యాండర్. అయితే.. 30 బంతుల్లోనే శతకం బాదిన మాజీ ఆర్సీబీ ఓపెనర్ క్రిస్ గేల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

## ఐపీఎల్ రికార్డు బ్రేకర్‌కు రివార్డు.. 10 లక్షలు ఇవ్వనున్న బిహార్ సీఎం



ఐపీఎల్‌లో రికార్డు సెంచరీతో చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ పై ప్రశంసలు కురుస్తున్నాయి. టీమిండియా భవిష్యత్ స్టార్ అంటూ మాజీ క్రికెటర్లు 14 ఏళ్ల వైభవ్‌కు కితాబులిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ అభినందనలు తెలిపారు. తమ రాష్ట్రం ఖ్యాతిని యావత్ ప్రపంచం విస్తరించిన వైభవ్‌కు ప్రైజ్‌మనీ ప్రకటించారు. చిన్నవయసులోనే రికార్డులు బద్ధలు కొట్టిన అతడికి రూ.10 లక్షల రికార్డు ఇస్తామని సీఎం వెల్లడించారు. 'వైభవ్ సూర్యవంశీకి అభినందనలు. ఐపీఎల్ చరిత్రలో రికార్డు సెంచరీ బాదిన అతడికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. తన శ్రమ, ప్రతిభతో ఐపీఎల్లో సంచనంగా మారాడు. భారత క్రికెట్ జట్టుకు భవిష్యత్ తారగా ఆవతరించాడు. ఐపీఎల్‌లో వైభవ్ ప్రదర్శన పట్ల మేమంతా చాలా సంతోషంగా ఉన్నాం' అని నితీశ్ ప్రకటనలో తెలిపారు.

### 12 ఏళ్లకే రంజీల్లో

బిహార్‌కు చెందిన వైభవ్‌కు.. చిన్నప్పట్నుంచీ క్రికెట్ అంటే ఇష్టం. కోచ్ మనీశ్ ఓఝా సలహాలతో రాటుదేలిన ఈ కుర్రాడు 12 ఏళ్లకే రంజీల్లో అరంగేట్రం చేశాడు. బిహార్ తరఫున ఖతర్నాక్ ఇన్నింగ్స్‌లు ఆడి ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టిలో పడ్డాడు. మెగా వేలంలో రాజస్థాన్ ఫ్రాంచైజీ అతడిని రూ.1.1 కోట్లకు కొన్నది.

# స్పోర్ట్స్

## ఇంగ్లండ్ కెప్టెన్‌గా స్టార్ ఆల్‌రౌండర్..




ఇంగ్లండ్ మహిళల జట్టు కెప్టెన్‌గా స్టార్ ఆల్‌రౌండర్ నాట్ స్కైవర్-బ్రంట్ ఎంపికైంది. ఈ విషయాన్ని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు మంగళవారం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. హీథర్ నైట్ స్థానాన్ని స్కైవర్ బ్రంట్ భర్తీ చేయనుంది. కాగా ఈ ఏడాది మార్చిలో ఇంగ్లండ్ మహిళల జట్టు కెప్టెన్సీ హీథర్ నైట్ రాజీనామా చేసింది. మహిళల యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ ఘోర పరాజయం పాలవ్వడంతో నైట్ ఈ నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా ప్రధాన కోచ్ జాన్ లూయిస్‌పై ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు వేటు వేసింది. అతడి స్థానంలో మాజీ కెప్టెన్ చార్లెట్ ఎడ్వర్డ్స్‌ను ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు నియమించింది. ఇక ఇంగ్లండ్ కెప్టెన్‌గా ఎంపిక అయిన తర్వాత స్కైవర్-బ్రంట్ స్పందించింది. ఇంగ్లండ్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టడం నాకు దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తున్నాను. నేను ఎంతో అభిమానించే చార్లెట్ ఎడ్వర్డ్స్ సూచన మేరకు నా ఈ కొత్త ప్రయాణాన్ని ప్రారంభించనున్నాను. 2013లో అరంగేట్రం నుంచి ఇంగ్లండ్ క్రికెట్‌కు నా వంతు సహకారం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. జట్టును విజయపథంలో నడిపించడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తాను అని బ్రంట్ ఓ ప్రకటనలో పేర్కొంది. స్కైవర్-బ్రంట్‌కు కెప్టెన్‌గా అనుభవం ఉంది. హీథర్ నైట్ గైర్హాజరీలో 11 టీ20ల్లో ఇంగ్లండ్ జట్టుకు సారథ్యం వహించింది.



# అప్పుడు థ్రిల్లర్.. ఇప్పుడు హారర్

తెలుగులో చాలామంది హీరోలు ఉన్నారు. వాళ్లలో ఒకడు బెల్లంకొండ శ్రీనివాస్. పదేళ్లకు పైనే ఇండస్ట్రీలో ఉన్నాడు కానీ చెప్పుకోదగ్గ సినిమాలు ఒకటి రెండు మాత్రమే ఉన్నాయి. చివరగా 2023లో ఛత్రపతి చిత్రాని హిందీలో రీమేక్ చేసి ఘోరంగా ఫెయిలయ్యాడు. దీంతో చాలా గ్యాప్ తీసుకుని ఒకేసారి నాలుగు సినిమాల్ని రెడీ చేస్తున్నాడు. అందులో 'భైరవం' త్వరలో రిలీజ్ అవుతుంది. ఇప్పుడు 'కిష్కిందపురి' అని మరో మూవీ ప్రకటించాడు. తాజాగా గ్లింప్స్ రిలీజ్ చేశారు. పాడుబడ్డ పెద్ద భవంతి, అందులో హీరో అండ్ గ్యాంగ్ వెళ్తారు. తర్వాత ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయనే అంశాలతో ఈ 'కిష్కిందపురి' తీసినట్లు అనిపిస్తుంది. గతంలో బెల్లంకొండ హీరోతో 'రాక్షసుడు' సినిమాలో నటించిన అనుపమ.. ఇందులో హీరోయిన్. తొలిసారి హారర్ జానర్ సినిమాతో బెల్లంకొండ శ్రీనివాస్ రాబోతున్నాడు. ఈ వర్షాకాలంలోనే మూవీ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. కౌశిక్ పెగళ్లపాటి దర్శకుడు. మరి ఈసారైనా బెల్లంకొండ హిట్ కొడతాడా? ఈ గ్లింప్స్ చూస్తుంటే విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ బాగుంది. చివర్లో హీరో... అహం మృత్యు అని చెప్పిన డైలాగ్, ఆ టైంలో కళ్లు దెయ్యం కళ్లలా ఉండటం చూస్తుంటే ఈసారి ప్రేక్షకుల్ని భయపెడతారనిపిస్తోంది. గతంలో అనుపమతో థ్రిల్లర్ మూవీ చేయగా.. ఇప్పుడు హారర్ చేశాడు శ్రీనివాస్.

# అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పిన ఎన్టీఆర్



ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమా  నుంచి కీలకమైన అప్డేట్ వచ్చేసింది. ఈ సినిమా విడుదల తేదీని తాజాగా ఎన్టీఆర్ ప్రకటించారు. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న 'డ్రాగన్' (ప్రచారంలో ఉన్న టైటిల్) మూవీని అత్యంత భారీ బడ్జెట్‌తో  పీరియాడికల్ స్టోరీతో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది . ఇందులో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఏప్రిల్ 22 నుంచి షూటింగ్‌లో ఎన్టీఆర్ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. 'దేవర' తర్వాత ఎన్టీఆర్.. 'సలార్' తర్వాత ప్రశాంత్ నీల్ ఇలా ఇద్దరూ తెలుగులో కలిసి చేస్తున్న చిత్రమిదే కావడంతో అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. అభిమానులకు ఎన్టీఆర్ శుభవార్త చెప్పారు. చిత్రాన్ని 2026 జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ఆయన అధికారికంగా ప్రకటించారు. ఎన్టీఆర్ బర్త్ డే కానుకగా మే 20న ఈ మూవీ నుంచి స్పెషల్ గ్లింప్స్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇద్దరు డైనమిక్ వ్యక్తుల కాంబినేషన్‌తో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద పెద్ద విధ్వంసమే జరగనుంది. ఆ అనుభూతి పొందేందుకు సిద్ధకండి అంటూ  మైత్రీ మూవీ మేకర్స్ పేర్కొంది. వచ్చే సమ్మర్‌లో బాక్సాఫీస్ వద్ద ఫుల్ సందడి వాతావరణం కనిపించడం గ్యారెంటీ అని చెప్పవచ్చు. ప్రస్తుతం కర్ణాటకలో ఈ మూవీ షూటింగ్ జరుగుతుంది. మొదట వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని చిత్ర యూనిట్ ప్రకటించింది. అయితే, కథ వల్ల వీఎఫ్ఎక్స్ పనులతో పాటు చిత్రీకరణ విషయంలోనూ మరింత స్ట్రాంగ్‌గా ప్లాన్ చేయడం వల్లే కాస్త ఎక్కువ సమయం పడుతుందని తెలిపారు. పోస్ట్ ప్రొడక్షన్స్ పనులు కూడా మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రాజెక్ట్ విషయానికి వస్తే.. తారక్ నటిస్తోన్న 31వ చిత్రమిది. షూటింగ్‌లో భాగంగా కొద్దిరోజుల క్రితమే రామోజీ ఫిల్మ్ సిటీలో ఓల్డ్ కోల్‌కతా బ్యాక్‌డ్రాప్‌లో ఓ ప్రత్యేక సెట్‌ను సిద్ధం చేసి అక్కడ కొన్ని సీన్స్ చిత్రీకరించారు. ఇప్పటికే చాలా వరకు షూటింగ్ పనులు కూడా పూర్తి అయ్యాయి. అయితే, ఎన్టీఆర్‌తో తెరకెక్కించబోయే సీన్లు మాత్రం కాస్త ఆలస్యంగా ప్రారంభించారు. శ్రీలంకలోని కొలంబోలో కూడా ఎన్టీఆర్‌తో షూటింగ్ షెడ్యూల్స్ ఉన్నాయి. ఆల్రెడీ యూనిట్‌లోని కీలక సాంకేతిక నిపుణులు కొలంబో వెళ్లి, అక్కడి లొకేషన్స్‌ను ఫైనల్ చేశారని తెలిసింది.



# ఏడాది తర్వాత.. మరో ఓటీటీలోకి కామెడీ ఎంటర్‌టైనర్..

శ్రీవిష్ణు కథానాయకుడిగా శ్రీహర్ష కొనుగంటి తెరకెక్కించిన కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓం భీమ్ బుష్' గతేడాది మార్చిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఆడియన్స్‌కు నవ్వులు పంచి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉన్న ఈ సినిమా ఇప్పుడు మరో ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లోకి వచ్చేస్తోంది. సింప్లీ సౌత్  వేదికగా మే 2 నుంచి ప్రసారం కానుంది. శ్రీవిష్ణుతో పాటు ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రలు పోషించిన ఇందులో ప్రీతి ముకుందన్, అయేషాఖాన్, ఆదిత్య మీనన్ తదితరులు నటించారు.

కథేంటంటే: లెగసీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ విద్యార్థులు బ్యాంగ్ బ్రదర్స్ క్రిష్ (శ్రీవిష్ణు), వినయ్ గుమ్మడి (ప్రియదర్శి), మ్యాడీ రేలంగి (రాహుల్ రామకృష్ణ). వీళ్లు చేసే పనులు భరించలేక తక్కువ సమయంలోనే ముగ్గురికీ డాక్టరేట్లు ఇచ్చి పంపించేస్తారు కళాశాలలోని ప్రొఫెసర్. దాంతో వీరు భైరవపురం చేరుకుంటారు. ఏ టు జెడ్ సర్వీసెస్ పేరుతో ఓ దుకాణం తెరిచి ఎలాంటి సమస్యలకైనా పరిష్కారం చూపిస్తామని ప్రచారం చేసుకుంటారు. కానీ ఈ ముగ్గురూ ఊరి జనాల్ని బురిడీ కొట్టిస్తున్నారనే విషయం బయటపడుతుంది. దాంతో ఊరి సర్పంచ్ ఓ పరీక్ష పెడతారు. సంపంగి మహల్‌లో ఉన్న నిధిని కనిపెట్టి తీసుకొస్తే వారిని నమ్ముతామని చెబుతారు. దెయ్యం ఉన్న ఆ మహల్‌లోకి నిధి కోసం వెళ్లాక ఈ బ్యాంగ్ బ్రదర్స్‌కి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? ఇంతకీ ఆ మహల్‌లో ఉన్న సంపంగి దెయ్యం కథేమిటి?అనేది సినిమాలో చూపించారు.

# రాజమౌళి సినిమా కోసం మరీ ఇంత చేంజా!

సూపర్ స్టార్ మహేష్ బాబు టాలీవుడ్ స్టార్ హీరోలలో ఒకరు. ఆయన గ్లామర్‌కి ఎవరైన ఫిదా కావల్సిందే. కృష్ణ నటవారసుడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మహేష్ తనదైన నటనతో స్టార్ హీరోగా ఎదిగాడు. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు తన 29వ చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఇండియన్ సినిమా చరిత్రలోనే రాజమౌళి ఈ చిత్రాన్ని అత్యంత భారీ చిత్రంగా రూపొందిస్తున్నారు. ఏకంగా 1000 కోట్ల బడ్జెట్ లో ఈ చిత్రం తెరకెక్కుతుండగా, ఈ మూవీతని ఆఫ్రికా అడవుల నేపథ్యంలో యాక్షన్ అడ్వెంచర్ చిత్రంగా రాజమౌళి అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. అయితే రాజమౌళి సినిమాలో హీరో లుక్ గత సినిమాల కన్నా భిన్నంగా ఉంటుందనే విషయం మనకు తెలిసిందే. ఇప్పుడు మహేష్ బాబు లుక్ ఎలా ఉంటుందనే చర్చ గత కొన్ని రోజులుగా నడుస్తుంది. ఈ క్రమంలో మహేష్ బాబు లేటెస్ట్ లుక్ లీక్ అయింది. ఇందులో హెయిర్, గడ్డం పొడవుగా కనిపిస్తున్నాయి. లేటెస్ట్ లుక్ మాత్రం ఫ్యాన్స్ కి షాకింగ్ గా ఉంది.



# నితిన్‌కి 'ఎల్లమ్మ' కష్టాలు!



'బలగం' తర్వాత దర్శకుడు వేణు చాలా గ్యాప్ తీసుకున్నాడు. తన రెండో సినిమా 'ఎల్లమ్మ' అని ప్రకటించి చాలా రోజులైంది కానీ, ఇంకా పట్టాలెక్కలేదు. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రంలో తొలుత నాని హీరోగా నటిస్తారనే ప్రచారం జరిగింది. నాని కూడా వేణుతో సినిమా చేస్తానని చెప్పారు. ఏం జరిగిందో తెలియదు కానీ నాని ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నాడు. చివరకు ఈ కథ అటు తిరిగి ఇటు తిరిగి నితిన్ దగ్గర వెళ్లింది.  కథ బాగా నచ్చడంతో నితిన్ ఈ చిత్రాన్ని వెంటనే ఓకే చేశాడు. డేట్స్ కూడా అరేంజ్ చేసుకున్నాడు. నిర్మాత దిల్ రాజు కూడా సినిమా షూటింగ్ స్టార్ట్ చేసేందుకు రెడీగా ఉన్నాడు. కానీ ఈ సినిమాకు కీలకమైన హీరోయిన్ మాత్రం దొరకడం లేదట. 'ఎల్లమ్మ' కోసం అటు దిల్ రాజు, నితిన్.. ఇటు వేణు తెగ వెతుకుతున్నారట. బలగం మాదిరే ఈ కథ కూడా రూరల్ నేపథ్యంలోనే సాగుతుదంట. దర్శకుడు వేణు చాలా పకడ్బంధీగా ఈ సినిమా స్క్రిప్ట్ రెడీ చేసుకున్నాడట. అయితే ఈ చిత్రంలో హీరోయిన్ పాత్రకి చాలా ప్రాధాన్యత ఉంటుందట. కథ మొత్తం ఆమె చుట్టూనే తిరుగుతుంది. అందుకే ఓ స్టార్ హీరోయిన్‌ని ఆ పాత్రకు తీసుకోవాలనుకున్నారట. తొలుత సాయి పల్లవి అయితే బాగుంటందని ఆమెను సంప్రదించారు. అయితే సాయి పల్లవి ఈ సినిమా చేయలేనని చెప్పేసిందట. దీంతో మరో స్టార్ హీరోయిన్ కీర్తి సురేశ్ అయితే 'ఎల్లమ్మ'కు న్యాయం చేస్తుందని ఆమెను సంప్రదించారట. అయితే కథ, పాత్ర బాగా నచ్చినప్పటికీ.. డేట్స్ ఖాళీగా లేకపోవడం నో చెప్పేసిందట. శ్రీలీలను తీసుకుందామంటే.. ఆల్రెడీ నితిన్‌తో రెండు సినిమాలు చేసింది. అవి కూడా ఫ్లాప్ అవ్వడంతో దిల్ రాజు వెనకడుకు వేస్తున్నాడట. ఇక రష్మిక, సమంత లాంటి హీరోయిన్లు కూడా ఖాళీగా లేరు. నితిన్ ఎప్పుడైన తన సినిమాలకు ట్రెండింగ్ హీరోయిన్‌ని తీసుకుంటాడు. కానీ ఈ సారి మాత్రం అది వర్కౌట్ అయ్యేలా లేదు. స్టార్ హీరోహీరోయిన్లు అంతా బిజీగా ఉన్నారు. మరి 'ఎల్లమ్మ'గా ఎవరు ఎంట్రీ ఇస్తారో చూడాలి.